# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) శనివారం 27 జులై 2024 పేజీలు : 12

Digital Edition


## పేదింటి పిల్లల చదువులకు

## ప్రజాప్రభుత్వం చేయూత

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, కూలీ పనులు చేసే తల్లి అండతో, సోషల్ వేల్ఫేర్ విద్యా సంస్థల్లో చేరి, చదువుల్లో రాణించి దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు సాధించిన సిద్దిపేట జిల్లా బిడ్డ ఆర్యన్ రోషన్ కు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన బి.ఆర్యన్ రోషన్ కోహెడలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో చదివాడు. పదవ తరగతిలో 10/10 జీపీ, ఇంటర్ లో 93.69 మార్కులు తెచ్చుకొని, జేఈఈ ర్యాంకు ద్వారా తిరుపతి ఐఐటీలో సీటు సాధించాడు. పేదరికం కారణంగా ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న ఆర్యన్ రోషన్ గురించి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి శుక్రవారం నాడు ఆ విద్యార్థిని కలెక్టరేట్ కార్యాలయానికి పిలిపించారు. ఐఐటీ తిరుపతిలో కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో సీటు పొందిన ఆర్యన్ రోషన్ కు సెమిస్టర్ ఫీజు నిమిత్తం రూ.36,750 చెక్కును అందజేశారు. అలాగే చదవు అవసరాల నిమిత్తం రూ. 40,500 విలువైన ల్యాప్ టాప్ ను కూడా కొనిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, ఐఐటీలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థి ఆర్యన్ రోషన్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ గారు, ఇతర అధికారులు కూడా ఉన్నారు.

## 50వేల మంది రైతులతో వస్తాం..

### మేడిగడ్డను సందర్శించిన మాజీ మంత్రి కేటీఆర్ బృందం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్ :

జులై 26తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ఆగస్టు 2 లోగా పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం, మాజీ ప్రజా ప్రజలతో కలిసి శుక్ర వారం కాలేశ్వరం కన్నెపల్లి, మేడిగడ్డను సందర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ొ% ఈ ఆగస్టు 2లోపు కన్నె పెల్లి లక్ష్మీ పంప్ హౌస్ లోని పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందిం చకపోతే తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 50వేల మంది రైతులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లి మేమే పంపులు ఆన్ చేసి రైతులకు నీరం దేలా చేస్తామని హెచ్చరిం చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు నినందించకుండా రైతులపై కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పగా ప్రతీ కారం ఉంటే కేసీఆర్ తో చూసుకోవాలని, కానీ అమాయకులైన రైతుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని ప్రశ్నించారు. బ్రహ్మండమైన ప్రాజెక్టు నిర్మించి ఇస్తే వాటిని ఉపయోగించుకోకుండా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.



## పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్...

## రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేదు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ మోగనున్న ఎన్నికల నగారా! గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..పంచాయతీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీఎం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే సర్పంచ్ ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావొస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు అధికారులు పాల్గొన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి పంచాయతీల పాలనను ప్రత్యేకాధికారులకు అప్పగించిది ప్రభుత్వం.పంచాయతీరాజ్ పై ముగిసిన సీఎం సమీక్షకొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటివారంలోగా పూర్తి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి.ఓటరు జాబితా పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా రిపోర్ట్ ఇవ్వాలని బీసీ కమిషన్ కు సూచించిన సీఎం.బీసీ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం.వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎల్ఆర్ఎస్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



లే అవుట్ క్రమబద్ధీకరణ

ఎల్ఆర్ఎస్ అమలు కోసం కొత్త జిల్లాల వారీగాబృందాలు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎస్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్లెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషనై పై తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల, శాఖల ముఖ్యకార్యదర్శులు నవీన్ మిత్తల్, జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## చిక్కుకుపోయిన 50మంది యాత్రికులు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడుతుండడంతో 50మంది యాత్రికులు చిక్కుకుపోయిన ఘటన ఉత్తరాఖండ్లో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడడంతో మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక చెక్క వంతెన కొట్టుకుపోయింది. ఈనేపథ్యంలో గురువారం యాత్ర నిలిపివేశారు. దీంతో దాదాపు 50 మంది యాత్రికులు, స్థానికులు 11,473 అడుగుల ఎత్తులో ఉన్న మద్మహేశ్వర ఆలయం సమీపంలో చిక్కుకుపోయారు.

## తిరుపతి ఎయిర్పోర్ట్ కు

## శ్రీవేంకటేశ్వర ఎయిర్పోర్ట్ గా మార్పు..

### ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం




**ప్రజా గొంతుకన్యూస్ డెస్క్:**

ఆంధ్రప్రదేశ్లోని తిరుపతి ఎయిర్పోర్ట్ పేరును శ్రీ వేంకటేశ్వర ఎయిర్పోర్ట్గా మార్చాలని ఏపీ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని లోక్సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా పౌరవిమానయాన సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని మరో రెండు ఎయిర్పోర్ట్ పేర్ల మార్పునూ ప్రతిపాదించింది. 10 రాష్ట్రాలు 22 ఎయిర్పోర్టుల పేర్ల మార్పు కోసం ప్రతిపాదనలు పంపాయని మంత్రి వెల్లడిం చారు. దర్భంగా ఎయిర్పోర్టును విద్యాపతి ఎయిర్పోర్ట్ గా మార్చాలని బిహార్ కోరింది. ఉత్తరప్రదేశ్, హరియాణా, కర్ణాటక, మధ్యప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, పంజాబ్, మహారాష్ట్రలూ ఈ జాబితాలో ఉన్నాయి.

# దిగివస్తున్న బంగారం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

నిన్నా,మొన్నటి వరకు బంగారం ధరలను చూసి కొనుగోలు దారులు బంబేలెత్తిపోయారు. ఏడాది కిందట రూ.50 నుంచి రూ.60 వేలు పలికిన ఈ ధరలు రూ.80 వేలు పైకి చేరింది. ఆ తరువాత లక్ష వరకు చేరుకుంటుందన్న చర్చ సాగింది.కానీ ఒక్కసారి బంగారం ధరలు దిగుతూ వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై సుంకం తగ్గించడంతో బంగారం ధరలు తగ్గు వస్తున్నాయి. అప్పటి నుంచి భారీగా బంగారం ధరలు కిందికి వచ్చాయి.ఈ నేపథ్యంలో ఇన్నాళ్లు బంగారం కొనుగోలు చేయడానికి ముందు వెనుకా ఆలోచించిన వారు ఇప్పుడు పసిడి కోనుగోలు చేయడానికి సరైన సమయం అని అంటున్నారు. అయితే ప్రస్తుతం ఆషాఢ మాసం. ఇప్పుడు పెద్దగా శుభకార్యాలు లేవు. కానీ వచ్చేది శ్రావణ మాసం. ఈ మాసంలో పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉంది.అంతేకాకుండా శ్రావణ శుభ ప్రదంగా బంగారం వినియోగించే అవకాశం ఉంది. ఈ నెలలో వ్రతాలు, పూజలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బంగారం ధరించాలని అనుకుంటారు. ఈ నేపథ్యంలో బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారు.



# జమ్మికుంట పూర్వనామం, చరిత్ర మీకు తెలుసా?




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట పట్టణం ప్రముఖ వ్యాపార కేంద్రంగా వర్ధిల్లుతోంది. వాణిజ్యానికి కేరాఫ్ అనే మాదిరిగా పట్టణంలో పలు వ్యాపారాలు సాగుతున్నాయి. కరీంనగర్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఈ పట్టణానికి రోడ్డు, రైలు మార్గాలు ఉండటంతో ప్రజలకు రవాణా మార్గం సులువుగా ఉంటుంది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోని అతిపెద్ద మార్కెట్లలో ఒకటి. 'జమ్మికుంట శాసనం' వేయించిన రెండో తైలపునిచరిత్ర ప్రకారంగా జమ్మికుంటకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. పాత జమ్మికుంట చెరువు కట్ట దగ్గర శివాలయం ముందు ఉన్న చారిత్రక శాసనం ప్రకారం..పశ్చిమ చాళుక్య రాజు అహో మల్లపదేవుడు 10వ శతాబ్దంలో 'జమ్మికుంట శాసనం' వేయించారు. రెండో తైలపునిగా ప్రసిద్ధి గాంచిన ఈయన పారమార రాజ్యమైన ఉప్పాలపై దండెత్తి విజయం సాధించిన సందర్భంగా ఈ శాసనం వేయించారు.ప్రస్తుత రంగమ్మపల్లి-జగ్గయ్యపల్లి గ్రామాలకు పశ్చిమాన ఒక గ్రామం ఉండేదని, అది అప్పటి సైనిక స్థావరమని శాసనం ద్వారా తెలుస్తున్నది. ఆ శాసనం ప్రకారం "దమ్మెకుంటె" అనే పేరు కాలక్రమంలో 'జమ్మికుంట'గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పాత పేరును పరిశీలిస్తే..అది చాళుక్యులకు ముందు బౌద్ధ మత ప్రాబల్యం గల ప్రాంతం కాబట్టి "దమ్మి"అనే సంస్కృత పదం.. "కుంటె" అనే కన్నడ పదాల కలయిక ద్వారా వచ్చినట్టుంది. దమ్మి అంటే తామర, కుంటె అనగా కొలను..అంటే "తామర కొలను' అని అర్థం.'గాంధీ చౌక్' చరిత్రహైదరాబాద్- న్యూ ఢిల్లీ రైలు మార్గాన్ని నూతనంగా 1931-32లో మొదటి రైల్వే లైనుగా వేశారు. ఆ సమయంలో మహాత్మా గాంధీ ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నట్టు తెలియడంతో జమ్మికుంట పరిసర ప్రాంతాల్లోని చుట్టు పక్క ఉన్న ఊర్ల జనం ఎడ్ల బండ్లు కట్టుకుని జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు వచ్చారు. చుట్టు పక్కల ఊర్ల గ్రామస్తులు వచ్చారని తెలిసి గాంధీ జమ్మికుంటలో కొన్ని నిమిషాల పాటు రైలు ఆపి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దానికి గుర్తుగానే 1946 ఫిబ్రవరిలో గాంధీ చౌక్ నిర్మాణం జరిగింది. రైల్వే స్టేషన్ రాకతో దీనిని స్టేషన్ జమ్మికుంట అని పిలుస్తున్నారు.ఇక పాత జమ్మికుంటను 'ఆబాది జమ్మికుంట' పిలవడం ప్రారంభమైంది. ఆబాది అంటే అభివృద్ధి చెందిన బస్తీ అని అర్థం. గాంధీ విగ్రహ ప్రతిష్టాపన పలువురు ప్రముఖుల విరాళాలతో 'జై హింద్' పేరున జరిగింది. విగ్రహాన్ని మద్రాస్(చెన్నయ్) నుంచి తీసుకొచ్చారు. దీనికి ఆనాటి కరీంనగర్ జిల్లా అడ్మినిస్ట్రేటర్ ఎ.సత్యనారాయణ మూర్తి నవంబర్ 3, 1949న శంకుస్థాపన చేయగా, నాటి హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన మంత్రి ఎం.కె.వెల్లోడి ఫిబ్రవరి 5, 1950న ఆవిష్కరించారు. ఫిబ్రవరి 6, 1950న గ్రేన్ మార్కెట్ ప్రారంభించారు.పురాతన కేంద్రాలు1992లో ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) జమ్మికుంటలో ఏర్పాటు చేశారు. గ్రామ నివ నిర్మాణ సమితి అనే స్వచ్ఛంద సంస్థ ఈ కేంద్రాన్ని స్థాపించగా, భారత వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ వారి సహకరంతో ఇది పని చేస్తున్నది. పురాతన దేవాలయాలు కూడా జమ్మికుంట, దాని పరిసర ప్రాంతాల్లో ఉన్నాయి. బిసుగిరి దర్గాగా పిలువబడే హజ్రత్ అలీ, రహమతుల్లా వలీ సమాధులు సుమారు 800 సంవత్సరంలో నిర్మించారు. ఇల్లందకుంటలోని సీతారామచంద్రస్వామి వారి దేవాలయం పురాతనమైనది. దీని నిర్మాణ సమయ ఆనవాళ్లు చరిత్రలో అలభ్యంగా ఉన్నాయి. 1931లో పీవీ నరసింహారావు వివాహం ఈ ఆలయంలోనే జరిగింది.1939లో బొమ్మలగుడి..1939లో విశ్వేశ్వరస్వామి ఆలయం (బొమ్మలగుడిని ).. నిర్మించారు. పెసరుబండ రాళ్లు దీనికి వాడారు. 1950 ప్రాంతంలో అనుగం కుటుంబీకులు హనుమాన్ టెంపుల్ నిర్మించారు. 1996లో అయ్యప్ప దేవాలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం రైల్వే స్టేషన్ ఉన్న ప్రాంతంలో ఒకప్పుడు హాస్పిటల్ ఉండేదని చరిత్ర చెప్తోంది. దానిని "కరోడ్‌గిరి" అని పిలిచేవారట. నిజాం కాలంలో రజాకార్ల నాయకుడిగా ఉన్న ఖాసీం రజ్వి 1946-48 మధ్య కాలంలో జమ్మికుంటను సందర్శించినట్టు చరిత్ర పేర్కొంటోంది. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో నిజాం వ్యతిరేక ఆందోళన సమయంలో "ఆర్య సమాజ్"శాఖ జమ్మికుంటలో చురుకుగా పని చేసినట్టు హిస్టరీ వెల్లడిస్తోంది.1924లో ఉప్పుడు బియ్యం మిల్లుజమ్మికుంట వ్యాపార ప్రస్థానం 1924లో ఉప్పుడు బియ్యం మిల్లుతో ప్రారంభమైంది. కొండూరి వారితో పాటు మార్వాడి, పట్కారి, గుజరాతీ కుటుంబాలకు చెందిన వారు వ్యాపారాలను ప్రారంభించారు. అటుకుల మిల్లు సమీప పరిసర ప్రాంతాలకు గేటు కింద ఉన్నది సుపరిచితమే. జమ్మికుంటలో 1948లో ప్రభుత్వ పాఠశాల, 1965లో ఆదర్శ డిగ్రీ కాలేజీ, 1973లో శిశుమందిర్, 1976లో ప్రైవేటు రంగంలో శ్రీనివాస ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రారంభించారు.

# జమ్మికుంట 21 వార్డులో పూల పండ్ల మొక్కలు పంపిణీ

మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు. పాల్గొని మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు కట్టపైన రెండు ఎకరాలలో మొక్కలు నాటడం జరిగిందని అవి ఇప్పుడు 10 ఫీట్ల ఎత్తుతో ఉండడం సంతోషకరమన్నారు అట్లాగే ధర్మారం నుండి కొత్తపల్లి వరకు కొత్తపెల్లి నుండి మడిపల్లి రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగిందని మోతుకులగూడెం చౌరస్తా నుండి . అయ్యప్ప టెంపుల్ వరకు రెండు వైపులా మొక్కలు నాటడం జరిగిందని అన్నారు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి రెండు ముక్కలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గుతుందని ఇప్పుడున్న రోజుల్లో ఒకప్పుడు ప్రతి ఇంటిలో జామ చెట్టు నిమ్మచెట్టు ఉండేవని ఇప్పుడు హాస్పటల్ కి పోతే ప్రతి ఒక్క పొప్పడి కాయలు నిమ్మరసాలు తాగు అని చెప్పడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రతి ఇంటిలో పూల మొక్కలు పండ్ల మొక్కలు నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో హరితహారం ఇన్చార్జి శ్రీకాంత్ హెల్త్ అసిస్టెంట్ మహేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీహార్ తరహాలో 46% అమలు చేయాలి




**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్..**

**ప్రజా గొంతుక జూలై 26 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**

దేవరకొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మహనీయుల ఆశయ సాధన కు కృషి చేస్తూ మహనీయులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సర్దార్ సర్వాయి పాపన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతోమంది మహనీయులను స్మరించుకుంటూ ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...ఎలక్షన్ మేనిఫెస్టోలో రాజకీయ పార్టీలు అధికారంలో రావడానికి బీసీ డిక్లరేషన్ స్వయంగా పార్టీ అధిష్టాన నాయకులు ప్రకటించగా బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీ జనాభా ప్రాతిపాదికన బీహార్ తరహాలో 46% స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాలలో చట్ట రూపంలో అమలుచేసి బీసీలకు న్యాయం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చొల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు సిరం దాసు వెంకటేశ్వర్లు ,మునిని సత్యం,గౌరోజు బ్రహ్మాచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ,సయ్యద్ అజ్మతుల్ల, కూరెళ్ళ రామకృష్ణ చారి, ఏరువ కృష్ణ, మునిని వీరయ్య, ఎంకలి యాదయ్య గౌడ్, కొండోజు లక్ష్మీనారాయణ చారి, ,కొప్పెర శీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం.

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి

ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినారు బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి మొండి చేయి చూపించిన రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను కాలేజీ రోడ్డులో దహనం చేసినారు మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ..అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చర్చే లేదు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఎఐ ప్రశ్నిస్తుందన్నారు.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్శిటీఅభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ,వెటర్నరీ, హార్టికల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు.పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు.సరిపోవని,గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 8,200కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదన్నారు.స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు.అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15% పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికినిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తాం అని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల ఉపాధ్యక్షులు అరవింద్ రెడ్డి,జిల్లా టౌన్ సభ్యులు మానస,శ్రావణి, మమత, జెశ్వంత్,రవి తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట పట్టణంలో స్థానిక గాంధీ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ ఎస్ సి ఎస్ డి ఎఫ్ ను 36,750 నుండి 33,150 కోట్లకు 2024 బడ్జెట్‌లో కాంగ్రెస్ ఎస్ సి ఎస్ డి ఎఫ్ నుండి 3500 కోట్లను తగ్గించింది. కేంద్ర ప్రభుత్వంపై నరేంద్ర మోడీపై ఈ రాజ్యాంగాన్ని మారుస్తాడని రిజర్వేషన్లు తొలగిస్తాడని విషం చిమ్మిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు దళితులని మోసం చేసిండు.ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 3500 కోట్ల రూపాయలను మా దళితులకు



కేటాయించాల్సిన నిధులకు కోత పెట్టిండు.దళితుల పక్షాన ఎస్సీ మోర్చా తీవ్రంగా ఖండిస్తుంది.అంబేద్కర్ అభయస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి ఇస్తానని మాట ఇచ్చి తప్పిన సీఎం రేవంత్ రెడ్డి నేడు బడ్జెట్ లో కూడా కోత పెట్టడం ద్వారా దళితుల ఆగ్రహానికి లోను కాక తప్పదు. రానున్న కాలంలో కచ్చితంగా దళితులు కాంగ్రెస్ పార్టీని బొంద పెడతరు.వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ఎస్సీ మోర్చ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా దళిత మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాగూర్, అమృతలక్ష్మి అనిత, సుశీల, తూడి రవిచంద్ర రెడ్డి, యనమనగండ్ల రామస్వామి, ఊడుగుల మహేందర్,తాళ్లపల్లి తిరుపతి, గండికోట సమ్మన్న, నాగపురి విజయ్, ఇల్లందుల శ్రీనివాస్, పసునూటి రమేష్, కుమార్ ,గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లా గా మార్చాలి.ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ భాధ్యతగా వ్యవహారించాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు లకు తెలియజేసి,నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,అట్టి ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.నిషేధిత గంజాయి రవాణా,విక్రయం,వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేసారు.జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:8712682133లి8712682135లి

# అపరిచిత లింకులనీ ఓపెన్ చేయవద్దు ఓ టీ పీ లు చెప్పినవో బ్యాంకులో డబ్బులు గల్లంతే

## సైబర్ నేరగాళ్ల అవగాహన సదస్సులో

## రామకృష్ణాపూర్ రెండవ యస్.ఐ. ఎన్ శ్రీనివాస్.



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శుక్రవారం పట్టణ అదనపు యస్. ఐ. శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా వాడుతున్నారని, టెక్నాలజీనీ సరైన మార్గంలో వాడుకుంటూ కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఉత్సహంతో చాలా మంది ప్రజలు కోన్ని మోసపూరితమైన యాప్స్ లను మోసగాళ్లు పంపుతున్న వెబ్ అడ్రస్, లింకులను ఓపెన్ చేయడం వలన వారి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి అనేక విధాలుగా వారి బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు మాయం ఔతున్నాయనీ, ఎవరు కూడ మోసపూరితమైన లింక్ వెబ్సైట్లను నమ్మి మోసపోవద్దనీ, ఓటిపి సమాచారం ఎవరికీ చెప్పవద్దని పేర్కొన్నారు ఒకవేళ ఎవరైనా అలాంటి మోసానికి గురి అయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 నెంబర్ కూడా ఫోన్ చేయాలి అనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు రామకృష్ణాపూర్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, అంకయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ సునీల్, సమ్మయ్య పాల్గొన్నారు

# ఎయిర్ పోర్ట్ కాలనీలో ఘనంగా పోచమ్మ మైసమ్మ తల్లి భోనాల కార్యక్రమం

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్పర్సన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

## అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ

## అంటురోగాలు వ్యాపించకుండా రక్షించాలి

## ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



అమ్మవారి ఆశీస్సులు అందిస్తూ ప్రజలందరికీ ఎలాంటి అంటురోగాలు వ్యాపించకుండా రక్షించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్పర్సన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచించారు.గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని హుడా కాలనీలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్పర్సన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య,జల్పల్లి నరేందర్,గడ్డం శేఖర్ యాదవ్,బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ లు విచ్చేసి అమ్మవారి ఘటాలకు,గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరికీ ఆషాడ మాసం బోనాల శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సకాలంలో కురవాలని,రైతాంగం,శంషాబాద్ మండలం,మున్సిపాల్టీ ప్రజలంతా సంతోషంగా ఉండాలని అమ్మవారిని వెడుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల శివకుమార్ ముదిరాజ్,భోలేనాథ్ శేఖర్ గౌడ్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి,కౌన్సిలర్ భారతమ్మ,హుడా కాలనీ అధ్యక్షులు కుమ్మరి రాజు (బాల్ రాజ్),వైస్ ప్రసిడెంట్ సయ్యద్ బాబా,జనరల్ సెక్రెటరీ భాస్కర్,జయింట్ సెక్రెటరీ సాయి ముదిరాజ్,ట్రెజరర్ శ్రీనివాస్,సెక్రెటరీ శివరాజ్,సెక్రటరీ ఎండి సలీం,బుల్లెట్ రాజు గౌడ్,చలివేంద్ర శ్రీనివాస్ రెడ్డి, రాములు ముదిరాజ్ భాస్కర్ రెడ్డి,రెడ్డి,సత్యనారాయణ,ఎండి,అజీమ్,భరత్,నాగరాజు,ప్రమోద్,శ్యామ్,నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్



వీర జవాన్లకు అంజలి ఘటించిన ప్రగతి విద్యార్థులు

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా వీరులైన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం సాధించి నేటికీ 25 సంవత్సరాలు అవుతుందని, దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన వీరులను మనము స్మరించాలని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో కుదునూరు గ్రామం లో వైద్య శిబిరం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న

కుదునూరు గ్రామం లో డాక్టర్ దివ్య నయన వైద్య శిబిరం ను నిర్వహించారు.గ్రామం లో ఫ్రై డే, డ్రై డే ను పరిశీలించారు.జ్వరం బాధితులకు రక్త పరీక్ష చేసి, మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది.40 మందికి సాధారణ వ్యాధుల కు మందులు ఇవ్వడం జరిగినది.అందరూ.నీటి నిల్వలు లేకుండా చూడాలని.ఆశా యాంటి లార్వలు తెమీఫోస్రావణం చల్లా లని, గ్రామ పంచాయతీ సెక్రటరీ సహకారంతో పారిశుధ్య పనులు,పెద్ద నీటి నిల్వల లో ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశించారు.దోమలు కుట్ట కుండా గ్రామం లో సాయంత్రం సమయంలో ఫాగ్గింగ్ చేయాలని కోరారు.అందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలి. జ్వరం వచ్చిన వెంటనే ఆశా రక్త పూతలు తీసి, వారిని ఆసుపత్రి కి పంపించాలి అనిఆదేశించారు.ఇంటి,ఇంటి కి తిరిగి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ సత్య నారాయణ,హెచ్.ఈ.ఓ బాబురావు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పార్వతి,హెల్త్ అసిస్టెంట్ వేణు,సమ్మక్క,శ్రీ లక్ష్మి ,గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీదివ్య, ఆశా కార్యకర్తలునాగమణి,గంగమ్మ,కాంతమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్లో మొండి చెయ్యి

షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన

రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశపెట్టిన 2,91,159 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని,బడ్జెట్ ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని,నిధులు కేటాయించక పోవడన్ని నిరసిస్తూ షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట దివ్యంగుల ఆద్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జెఎస్పి పార్టీ నాయకులు మర్ల ఆంజనేయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. 6 గ్యారంటీ లలో 6000 పింఛన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి అందలం ఎక్కాక దాని పెన్షన్ల పెంపు ఊసు ఎత్తడమే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 137 అంశాలను అసెంబ్లీలో మాట్లాడారు. ఎక్కడ కూడా వికలాంగుల సంక్షేమం కోసం ప్రస్తావించలేదు. 12.02శాతం ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఎటువంటిదో అర్థం అవుతుంది. పంచాయతీ రాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖకు 29816 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులతో ఆసరా పెన్షన్స్ పెంపు ఎట్లా సాధ్యం.వికలాంగుల పెన్షన్ 6000లకు, ఇతర పెన్షన్ 4000 లకు పెంచేందుకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. వికలాంగుల రుణాలు, సహాయ పరికరాలు, స్కాలర్ షిప్స్ వంటి వాటికి నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అభయ హస్తం 6 హామీలలో చేయూతకు నిధులు ఎందుకు కేటాయించలేదు. ఆదాయాన్ని తగ్గించుకునేందుకు సంస్కరణలు అమలు చేస్తామని ఆర్థిక మంత్రి చెప్పడం అంటే సంక్షేమ పథకాలను రద్దు చేయాలనే కుట్ర దాగి ఉంది. ప్రజా పంపిణి వ్యవస్థకు 3836 కోట్లు కేటాయించారు.దీనితో వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వడం ఆచరణలో సాధ్యం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వైఖరి మార్చుకొని పునరాలోచన చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేగురు శేఖర్ గౌడ్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళ నాయకులు అబ్బే సంతోష, కుసుమ, మనీలా, మల్లేష్, నర్సింలు, బాల్రాజ్, ఆంజనేయులు, ఎండి మస్కుద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అదిక నిదులు కేటాయించాలి

## చింతల లక్ష్మీనారాయణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం లో బాలాల హక్కుల పరిరక్షణ వేదిక హైద్రాబాధ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంలో విద్యకు 15% నిధులను కేటాయిస్తామని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడ విఫలమయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో జాతీయ సగటు 14.7 శాతం కాగా తెలంగాణలో గత ప్రభుత్వం కేవలం 7.6 శాతం జాతీయ సగటులో సగం మాత్రమే నిధులు కేటాయించిందని ఎద్దేవ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యకు 15% నిదులను కెటా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 7 నేలలు గడుస్తున్న ఈ బడ్జెట్ సమావేశంలో నైన 15% విద్యకునిదులను కేటాయిస్తారని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేద పిల్లలు నేటితో "విద్యకు 7.31% నిదులు కేటాయించడం తో పేదల ఆశయాలు అడియాశాలు అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇచ్చిన హమీ అమలు పరచడంలో విఫలమైంది. గత ప్రభుత్వం తో పాటు ఈ ప్రభుత్వం కూడా చేతల ప్రభుత్వం కాదు.మాటల ప్రభుత్వమేనని అర్థం అయింది. బాలల హక్కుల పరిరక్షణ వేదిక హైద్రాబాధ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ తెలిపారు.

# రాయల చంద్రశేఖర్ సంతాప సభను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్

ప్రజా గొంతుక జూలై 26 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ఈనెల 28న ఖమ్మం లో జరిగే కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభను జయప్రదం చేయలి అని పిలుపునిచ్చారు.ములకలపల్లి మండలం మోగరాలగుప్ప గ్రామంలో కీసరి బాబురావు,కీసరి గోపాలరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూప భాస్కర్ పాల్గొని ముందుగా రాయల చంద్రశేఖర్ అన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కుటుంబం విప్లవాల పుట్టినిల్లు అని ఆయన పుట్టిన గ్రామం కూడా ఉద్యమాలకు పొద్దు పొడుపు అన్నారు.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ల ఉద్యమ చరిత్రలో ఎక్కువ కాలం అడవికి తన జీవితాన్ని అంకితం చేసి రాజ్యం నిర్బంధాన్ని ఎదిరించి తుపాకీ తూటాలకు ఎదొరొడ్డి నిలబడి,శత్రువులను ఎదిరించి పోరాడిన వ్యక్తి అని.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలను జిల్లాలో ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ములకలపల్లి అనపరెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ గ్రామ కమిటీ కార్యదర్శులు కీసరి గోపాలరావు,కీసరి బాబురావు కమిటీ సభ్యులు,పాయం రాజులు,కొంద్రు నాగేష్,కొర్సా లక్ష్మణరావు,పాయం వెంకటమ్మ,తానం సత్యనారాయణ,కుంజ నాగేష్,కొంద్రు శ్రీను,మడకం రాజులు,కొర్సా మోహన్ రావు,కొర్సా మార్కు బాబు,స్వయం సర్వేశ్ రావు,కీసరి వెంకటేష్ ,కీసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మోడల్ స్కూలు ఉపాధ్యాయుల నిరసన

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గత 11 సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తూ కుటుంబాలకు దూరంగా,బదిలీలు లేక ఇబ్బంది పడుతున్నామని తమకు వెంటనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని 0౨0 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు జారీ చేయాలని ఖాళీగా ఉన్న పీజీటీ మరియు టీజీటీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపా జ్యోషి ఉపాధ్యాయులు పీజీటీ మరియు టీజీటీ బృందం పాల్గొన్నారు.

## బస్ స్టాండ్ ఆవరణలో మొక్కలు నాటిన చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ డి రాములు బస్ డిపో మేనేజర్ శ్రీనాథ్ మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం గౌడ్ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి దండ అరుణ్ కుమార్ కామిశెట్టి భాస్కర్ రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి త్రినేటి స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు ప్రిన్సిపాల్ బుజ్జిని మంజుల మున్సిపల్ అధికారులు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

### చిత్తాపురం నుండి వేములకొండ కు

# మెటల్ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

వలిగొండ జులై 26 ప్రజా గొంతుక ప్రతినిధి

చిత్తాపురం నుండి వేములకొండ వెళ్లే. రోడ్డు అద్వానంగా ఉన్నదని వెంటనే మెటల్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి.స్వామి డిమాండ్ చేశారు శుక్రవారం సిపిఎం చిత్తాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా చిత్తాపురం నుండి ముద్దాపురం వరకు వెళ్లే మట్టి రోడ్డు గుంతలుగా ఏర్పడిందని దీనిపై బిటి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీర్లపల్లి ముత్యాలు సిపిఎం శాఖ కార్యదర్శి ఏటల్లి నరసింహ సహాయ కార్యదర్శి వలమల్ల కృష్ణ నాయకులు కందుల.బిక్షం భూపతి రాములు కందుల మచ్చగిరి నిశాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పోదేం మధు చంద్ర పుట్టిన రోజు వేడుకలు

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో భద్రాచలం నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు పోదేం వీరయ్య కుమారుడు పోదేం మధు చంద్ర పుట్టిన రోజు వేడుకలు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ హాజరయ్యారు.కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.సందర్భంగా చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,చర్ల మహిళా మండల కాంగ్రెస్అధ్యక్షురాలు మడకం పద్మ .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మైపా జోగారావు,ఆవుల పుల్లారావు,ఇర్ప శ్రీను,రజని,పటేల్ వెంకటేశ్వర్లు,,యాలం రమేష్,చినిగిరిసుధాకర్,నాగేశ్వరావు,పూనెం రామారావు,తెల్లమల అజయ్, చంటి, కొంగరాజు,సుమన్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రూంజా రాజా తదితరులు పాల్గొన్నారు.





## సీజన్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోండి

క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కేతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వర్షాకాలం సీజన్ వల్ల వచ్చే సమస్యలను మున్సిపల్ కమిషనర్ కి పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మెమొరాండం అందజేసినారు మున్సిపాలిటీ పరిధిలో భగీరథ మంచినీరు పైపులు ఎక్కడైతే లీకేజీ ఉన్నాయో అక్కడ మరమ్మత్తులు చేసి మురికి నీరు రాకుండా ప్రజలకు త్రాగనీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయిన దాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వర్షం నీరు నిలువ లేకుండా నీరు వెళ్లిపోయే విధంగా చర్యలు చేపట్టాలి వర్షాకాలం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో వాటి వల్ల ప్రజలకు డెంగ్యూ టైఫాడు మలేరియా విష జ్వరాలు బారిన.పడకుండాఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ దోమల పిచికారి చేపట్టే చర్యలు తీసుకోవాలి వీధి కుక్కలు ఆవులు ఎడ్లు గేదలు గుంపులుగా ఉండకుండా చర్యలు చేపట్టి వాటి కొమ్ములకు పెయింట్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలనిమున్సిపల్ కమిషనర్ కి వివరించినారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్. 11వ వార్డు కౌన్సిలర్ గడ్డం సంపత్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు మాసు సత్యనారాయణ. కట్ట ఈశ్వర చారి. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్. ముద్దసాని శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి ఓరుగంటి సాయికృష్ణ. బిజెపి కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కలదర్ రెడ్డి. బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్ నాయక్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. బిజెపి నాయకులు ఆడెపు చంద్రమోహన్ .కొండ రాజబాబు. హనుమండ్ల సత్యం. తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించడం పట్ల హర్షం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 72 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అని దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదరం ఒక ప్రకటనలో తెలియజేశారు. అయితే చిన్న,సన్నకారు రైతాంగానికి, సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు,తోపాటు, కేంద్రంప్రకటించిన,పంటల మద్దతుధరకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతీ పంటకు బోనసుగా1000/-రూపాయలుప్రకటిస్తూ,, తోటల పెంపకానికి ప్రోత్సాహం పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వలన భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఎకరాకు 20లక్షలుగా ప్రకటిస్తూ నిధులు విడుదల చేసి ప్రతీ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.భద్రాచలం డివిజన్ నుంచి తరలించిన పత్తి మార్కెట్ యార్డును పునరుద్ధరించాలి. తాలిపేరు ప్రాజెక్టుకు అరకొర నిధులు ఇస్తూ,ఎటూ కానిపనులవలన,వ్యవసాయానికి, రెండు పంటలకు నీరు అందించడంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు.ఈవిషయంపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని, ఎక్కువ నిధులు రాబట్టి, ప్రాజెక్టు పూడిక తోపాటు పూర్తిమరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన సంక్షేమంలో బడ్జెట్ కేటాయింపులు తగ్గడం..కేవలం తండాల పేరు ప్రకటిస్తూ, గూడెం మాటలు మర్చిపోతున్నారని అన్నారు.ఇప్పటికైనా ఐ.టి.డీ.ఏ లకు,అన్నిపద్దుల్లో నిధులు కేటాయిస్తూ,1983 సంవత్సరదశకంలో ఉన్న కార్యాలయాలు గా, తీర్చిదిద్దాలని గిరిజన గూడేల అభివృద్ధి పై దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు.ఇప్పచెట్ల అడవులు పెంపకంపై ఫోకస్ పెట్టాలని, విద్యారంగంలో బడిబాట ఒక తంతులా కాకుండా, నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతూ. రైతుభరోసాపై ఈ ప్రభుత్వం ప్రకటించినట్లు గా ఎకరానికి 15000/-నిధులు విడుదల చేసి,ఖరీఫ్ పంటలు సాగు కు సహకరించాలని, ఋణమాఫీ విడతలవారీగా కాకుండా ఒకేసారి షరతులు లేకుండా విడుదల చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలి. ఏదిఏమైనా కొత్త ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్,లో కేటాయించిన పద్దుల ప్రకారం,పనులు వేగవంతం చేసి ప్రజల మన్ననలను పొందాలని కోరారు.

## కర్నాటి ముఖేష్ ను సన్మానించిన మసనం శ్రీను

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యల గూడెం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు కర్నాటి ముఖేష్ ప్రకృతి సిద్ధ రసాయనాల రంగులతో తయారు చేసిన చీర జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన సందర్భంగా కర్నాటి ముఖేష్ ని మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మసనం శ్రీను మాట్లాడుతూ చేనేత వృత్తి నైపుణ్యాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విదంగా చీరను తయారు చేసిన చేనేత కళాకారుడు కర్నాటి ముఖేష్ కి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కోడి శ్రీను , మసనం సిద్దయ్య , సతీష్ , అశోక్ కుమార్ , స్వామి , సంతోష్ , వెంకటేష్ , శేఖర్ , రఘు , శ్రీకాంత్ , నాగరాజు , చేనేత నాయకులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు .





## మృతురాలి కుటుంబానికి

# ఆర్థిక సాయం చేసినా కర్రోళ్ళ భాస్కర్

గోపాల్ పేట:- గురువారం మండల కేంద్రంలో బంగరమ్మ గడ్డ కాలనీ కి చెందినా రాగిరి చిన్నమ్మ (ఎరుకల) అనారోగ్యంతో మరణించింది విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ శుక్రవారం రోజున మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం వారి కుమారుడు సురేందర్ కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం..

లేదంటే 50 వేల మంది రైతులతో వచ్చి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తాం
బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి
రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 26 (చిక్కిరి శ్రీకాంత్)



హైదరాబాద్: వచ్చే నెల 2వ తేదీ లోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కాళేశ్వరం పర్యటన గురించి కేటీఆర్ చెప్పిన పలు విషయాలను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం



విద్యారంగా అభివృద్ధికి కనీసం 30% నిధులు కేటాయించాలి
విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ మరోసారి పునరాలోచించాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు
వలిగొండ జులై 26 ప్రజా గొంతుక ప్రతినిధి

భారత విద్యార్థి ఫెడరేషన్ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు లు వేముల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 7.3% నిధులు కేటాయించడం సరైనది కాదన్నారు విద్యారంగానికి కనీసం 30% నిధులు కేటాయిస్తే విద్యారంగం అభివృద్ధి అయితది అన్నారు గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఏడు వేల కోట్లు రూపాయల పెండింగ్ బకాయిలు ఉన్నాయని విడుదల కావలసి ఉండగా ఈ నిధులను ఏ విధంగా ఖర్చుపెడతారని గత బకాయిలకే ఈ నిధులు సరిపోతాయని వారు విమర్శించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆలోచించుకొని విద్యా రంగానికి అధిక నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ కుమార్ మైసోల్ల నరేందర్ ఏషోఫ్ మణికంఠ రెడ్డి బిందు అశ్విత మనోజ్ దుర్గ ప్రసాద్ సాయి శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధికి నోచుకోదా...?

విద్యారంగానికి మరియు వైద్య రంగానికి తీవ్ర అన్యాయం
బడ్జెట్ లో కేటాయించిన నిధులు జీతాలకే సరిపోతుంది
వెంటనే బడ్జెట్ ని సవరించి విద్యా వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించాలి
ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని మరియు వైద్య రంగాన్ని విస్మరించిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల 9 వేల159 కోట్ల తో బడ్జెట్ ప్రవేశపెట్టగా విద్యారంగానికి కేవలం 21292 కోట్లు కేటాయించడం అంటే బడ్జెట్ మొత్తంలో కేవలం 7.3% నిధులు కేటాయించడం తీవ్ర నిరాశకు గురిచేసి 15% నిజవులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని కానీ బడ్జెట్ కేబుల్ లో హామీ మేరకు ఆయన నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ వైద్య రంగానికి కేవలం 11 వేల 468 కోట్లు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్రంలో ఉన్న ప్రతి యూనివర్సిటీ 500 కోట్లు కేటాయించాల్సింది పోయి రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు 500 కోట్లు కేటాయిస్తే ఏ మేరకు సరిపోతాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల మరియు మెస్ చార్జీల పెంపుపై ప్రకటనలేదని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు లాప్టాప్ లు విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవ్వడం పై ప్రస్తావనలేదని ఈ బడ్జెట్ను వెంటనే సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు తక్కువ నిధులు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన 7వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ ఈ ప్రభుత్వ హయాంలో తీరుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులలో ఫీజు రియంబర్స్మెంట్ హూసే లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో బడ్జెట్ ను సవరించి అధిక నిధుల కేటాయించాలని డిమాండ్ చేశారు.

# లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్మగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలలో డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, వారి యొక్క రోగ లక్షణాలను బట్టి వైద్యం అందజేసి, విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నీరు నిల్వ ఉన్నచోట డి వాటర్రింగ్ చేయడం, ఆయిల్ బాల్స్ వేయడం, తిమోఫాస్ చల్లడం మరియు హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే లు నిర్వహించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, నీరు ఎక్కడ నిలబడకుండా చూసుకోవాలని అలాగే దోమల కుట్టకుండా దోమతెరలు వాడాలని, జ్వరం వచ్చిన వెంటనే ఆశ కార్యకర్తను ను ఏఎన్ఎం ను కానీ ఆరోగ్య కేంద్రాన్ని కానీ వెంటనే సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న.



వేముల వీరేశంనకిరేకల్ శాసనసభ సభ్యులు
యాదాద్రి భువనగిరి జులై 26 ప్రజా గొంతుక ప్రతినిధి

మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ అధ్యక్షన కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా లోని.రామన్నపేట మండల కేంద్రంలో. గెస్ట్ హౌజ్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కర్ణ రక్తదానం మిన్న యువత చెడు అలవాట్లను మాని ఆరోగ్యవంతంగా ఉండి ఆపదలో పదిమందికి రక్తం అందించే విధంగా యువత కార్గిల్ విజయ్ దివాస్ స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని.. సామాజిక కార్యకర్త నోముల యాదగిరి చొరవతో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ చేస్తున్న సేవల కృషి అద్భుతమని కొనియాడారు.. రక్తదాన కార్యక్రమంలో దాదాపు 50 మంది యువకులు రక్తదానం చేశారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్ , మాజీ సర్పంచ్ శిరీషా పృథ్వీరాజ్ , సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ ఉపేందర్ , గంగుల వెంకట రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీలు , సర్పంచులు , ఉప సర్పంచ్ లు అక్రమ్ బట్టి సంతోష్ కుమార్ కృష్ణ , సంస్థ ఫౌండర్ కురుమేటి నవీన్ నోముల యాదగిరి , వేముల సైదులు ,మేడి రాజు నోముల విష్ణు , ప్రవీణు ఈ . శివ, అక్కినపల్లి సైదులు , చానకొండ మల్లికార్జున్ , బోడ పవన్ , ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబోడు గ్రామం సందర్శించిన చంద్రుగొండ ఎస్సై.జి.స్వప్న

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
డ్రై డే ఫ్రైడే సందర్భంగా హెల్త్ క్యాంప్ ఏర్పాటుచేసిన డాక్టర్ కె తనూజ, వైద్య బృందం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామ పంచాయతీ లో ఎర్రబోడు గ్రామాన్ని సందర్శించిన చంద్రుగోండ సబ్ ఇన్స్పెక్టర్. జి.స్వప్న సందర్సించి గ్రామం లో ఉన్న వారి పిల్లలను బడికి పంపించాలి అనిఉన్నత చదువులు చదివించాలి అని,వారి చిన్న పిల్లల ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు చెప్పి,నాటు వైద్యం స్వికరించ వద్దు, రాత్రి వెళ్ళలో విష సర్పములు సంచరిస్తూ ఉంటాయి వాటి బారిన పడకుండా తగు జాగ్రత్త గా ఉండాలి అని, అత్యవసర సమయంలో 100 కాల్ చేయండి అని లేదా నా పర్సనల్ గా ఫోన్ చేసినా మా సిబ్బంది మేము తక్షణ సహాయంగా స్పందిస్తానని.దగ్గర్లో ఉన్న గ్రామ ప్రజలను,పెద్ద వారికి తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేస్తు ఎమైనా అనారోగ్యం సమస్యలు వచ్చినప్పుడు చంద్రుగోండ పి హెచ్ సి.డాక్టర్ తనుజా ను సంప్రదించ గలరు అని పలు విషయాలు పై మరియు కోత్త చట్టాలపై అవగాహన కల్పిస్తూ ,పోడు భూములు నరకవద్దుఅని వారికి కోత్త చట్టాలపై అవగాహన కల్పిస్తూ మికు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే డాక్టర్ తనుజా ను సంప్రదదించగలరు అని మికు ఏదైనా వైద్య గురించి సమస్యలు ఉంటే నిత్యం అందుబాటులో ఉండే ఆరోగ్య కార్యకర్త.గ్రామంలో ఉన్న హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ని ఆశా కార్యకర్తలను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది,కోటేశ్వరరావు ,రామ్ లాల్ ఆసుపత్రి సిబ్బంది,సుపర్ వైజర్. హిమామ్. శ్రీను.ఏఎన్ఎం సుజాత,సుపర్ వైజర్ పద్మ.ఆశ కార్యకర్త రాజేశ్వరి,అరుణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు

## కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీకి వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు శ్రీ హన్మంతు కె జెండగే గారిని కలిసి మండల ప్రజలకు ప్రధానంగా ఆరోగ్య సేవలు అందించే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మరియు మౌలిక వసతులు కల్పించాలి అని కోరుతూ వినతి పత్రం అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు: పౌర సరఫరాలశాఖ ప్రత్యేక కౌంటర్.



(ప్రజా గొంతుక న్యూస్).(ప్రతినిధి పోలవరం).

పౌరసరఫరాల శాఖ ఆదేశాలతో పోలవరంలోని మసీదు సెంటర్ చోడిశెట్టి దుకాణం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తాసిల్దార్ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరసమైన ధరలలో నాణ్యమైన బియ్యం కందిపప్పును ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్ లో రు. 181 ధర ఉన్న కందిపప్పును రు. 160 లకు, అదేవిధంగా సోనా మసూరి స్టీమ్ రైస్ బహిరంగ మార్కెట్ లో రూ. 55.85 ఉండగా కిలో రు. 49లకు, సోనా మసూరి పచ్చి బియ్యం రు. 52.40 నుంచి రూ. 48 లకు తగ్గించి అమ్మటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పోలవరం మండలంలోని ప్రత్యేక కౌంటర్ ద్వారా అందించే నాణ్యమైన కందిపప్పు బియ్యం ను ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోణతాల ప్రసాద్, కరిబండి నాగరాజు, కుడిదాల శ్రీను, గ్రంధి బాలకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ బాగ్స్ స్టేషనరీ వస్తువులను విద్యార్థులకు అందజేసిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 26

సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం శివనగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హేట్రో సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ బ్యాగ్స్ స్టేషనరీ వస్తువులను విద్యార్థులకు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి అందజేయడం జరిగింది. మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యతమైన విద్యను అందించడానికి ప్రభుత్వంతోపాటు హెట్రో యాజమాన్యం సహకారంతో విద్యార్థులకు బుక్స్ బాక్స్ స్టేషనరీ వస్తువులను అలాగే యూనిఫామ్స్ కూడా అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రతి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇంటర్నెట్ తో సాంకేతికపరమైన టీవీ స్క్రీన్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత విజ్ఞానాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. విద్యార్థులు కూడా ఇలాంటి సదుపాయాలు వినియోగించుకొని మంచిగా చదువుకొని మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాల నిర్వహణ మెయింటెనెన్స్ కొరకు సోలక్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి సంవత్సరానికి 20వేల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలు అందిస్తానని పాఠశాలకు ఉపాధ్యాయులకు తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి స్థానిక మాజీ ఎంపిటిసి భత్తుల సంతోష మహేష్ . నర్సింలు మహేష్ గౌడ్ రాజు గౌడ్ సత్యనారాయణ ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు

# శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, చిన్న కొండూర్ గ్రామం. కుమ్మరి వృత్తిని ఆదారం చేసుకొని బ్రతుకును వెళ్లదీస్తున్న కుమ్మరులకు శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కుమ్మరి కులస్తులను బతికీయాలనీ తెలుగు దేశం పార్టీ చిన్న కొండూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి మూడు నెలలు గడుస్తున్న సలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్నారు. కుమ్మరి కుండకు అమ్మవారి బోనానికి, పుట్టుక నుంచి చావు వరకు కుమ్మరి అవసరమని సృష్టి ధర్మాన్ని మొదటి నిర్వహించే వ్యక్తి అని తెలిపారు.

## అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలి యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 26



గ్రామ దేవతల కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు విస్తారంగా పండాలని బొల్లారం యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కరుణాకర్ రెడ్డి మరియు ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకునట్లు తెలిపారు. కాలనీ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు కరుణాకర్ రెడ్డి మరియు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాధవ్ రావు శేఖర్ కృష్ణ రావు రాము సింహాచలం సుధీర్ నాగేశ్వర్ జనార్ధన్ సాయి ఢిల్లీ ప్రసాద్ చందు మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఉట్ల బోనాల పండుగ కు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం

ప్రజా గొంతుకు ప్రతినిధి వినోద్ కుమార్ జులై 26



ఊట్ల గ్రామంలో ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగ కు ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజు ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్ వావిలాల్ వావిలాల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ మధుర పటేల్ మాణిక్యం రాజు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు సీనియర్ నాయకులు బోగూరు సత్యనారాయణ పూజారి బిక్షపతి బోగురు మల్లేశం బుష్ బిక్షపతి బోగురు బాలేశ బుష్ శ్రీశైలం సుంకర బోయిన స్వామి పూజారి రవి చిరుమని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఊదరి ఎల్లమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి 4000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి ఆర్థిక సహాయం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ చేతులమీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి పోషయ్య, బద్రి పోశయ్య, దాసరి లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఊదరి రవి, దాసరి శేఖర్, దాసరి శివకుమార్, బద్రి ఉపేందర్, ఊదరి శివశంకర్, ఊదరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్ల బోనాల పండుగ కు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం



ఊట్ల గ్రామంలో ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగ కు ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజు ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్ వావిలాల్ వావిలాల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ మధుర పటేల్ మాణిక్యం రాజు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు సీనియర్ నాయకులు బోగూరు సత్యనారాయణ పూజారి బిక్షపతి బోగురు మల్లేశం బుష్ బిక్షపతి బోగురు బాలేశ బుష్ శ్రీశైలం సుంకర బోయిన స్వామి పూజారి రవి చిరుమని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించిన పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్

పెద్దపులి నాగారం గ్రామంలో శుక్రవారం మరియు ఆదివారం గ్రామదేవతల బోనాలు
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 26 (చిక్కిరి శ్రీకాంత్)





మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో గ్రామదేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించిన పిఎస్సిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, ఎంపిటిసి కుండే. వెంకటేష్, మార్కెటింగ్ రాజు నందు పల్లి, మాజీ సర్పంచ్ వర్త్య రాములు నాయక్, కావాలి దశరథ, మాజీవార్డు మెంబర్లు గ్రామస్తులు భక్తులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు అలాగే సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఈదమ్మ తల్లి బోనాల ఊరేగింపు బ్రహ్మాండంగా గ్రామస్తులు నిర్వహించుకోవడం జరిగింది

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 26

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా కేంద్ర బడ్జెట్ సమావేశాలు కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని టిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు ఉద్యమ నాయకులు జిన్నారం వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ ఆనాడు టిఆర్ఎస్ పార్టీ నుంచి ఇద్దరు ఇద్దరు ఎంపీలుగా ఉన్నప్పుడు ప్రాంతీయ వాదాన్ని గలమెత్తి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీది అని కొనియాడారు ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పై స్పందించని 16 మంది ఎంపీలకు సిగ్గుండాలనీ చేతకాకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అలాగే కార్పొరేట్ సింధు ఆదర్శ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం నుంచి కేంద్రానికి కడుతున్న పన్నులకి కేంద్రం నుంచి రాష్ట్రానికి వస్తున్న బడ్జెట్లకు ఎటువంటి పొంతనలేదని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా కల్పించకపోవడం మెట్రో లైన్ కు మరియు రీజినల్ రింగ్ రోడ్ కు బడ్జెట్ కేటాయించకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా బడ్జెట్ ఉందని తీవ్రంగా మండిపడ్డారు పటాన్చెరు కార్పొరేట్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా బడ్జెట్ కేటాయించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కనీసం కేంద్రం నుంచైనా కొంత నిధులు వస్తాయని నమ్మకంతో ఎనిమిది మంది ఎంపీలను తెలంగాణ ప్రజలు గెలిపిస్తే ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని తెలంగాణ ఎంపీలు సిగ్గుపడాలని మండిపడ్డారు రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు సరైన బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రెస్ మీట్ కార్యక్రమంలో మాట్లాడారు కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు మీ ఆది రామకృష్ణ జిన్నారం మండలం టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు

## ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధులకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే ప్రజలను కోరారు.,

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)





ఆత్మకూరు మండల పరిధిలో కప్రాయిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే సందర్భంగా డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తొట్లు, టైర్లు, కొబ్బరి బొండాలు, తదితర పాత్రలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని, అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని చెబుతూ డ్రైడే సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వలన కలిగే లాభాలను వారికి వివరించారు.నర్సరీ పరిశీలించి మళ్ళీ ప్లాంటింగ్ కోసం సిద్ధం కావాలని ఆదేశించారు.అనంతరం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అవుట్ పేషెంట్ వివరాలు పరిశీలించారు. డెలివరీలు బర్త్ ప్లాన్, ఫార్మసీ మందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఇది సీజనల్ వ్యాధులకు సమయం కాబట్టి అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. లేబరేటరీలో శాంపిల్స్ పంపించే విధానాన్ని పరిశీలించారు. జ్వరము, షుగరు టెస్టులపై ఆరా తీశారు. డెంగ్యూ, మలేరియా సంబంధించి ఏమైనా పాజిటివ్ కేసులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆశా, వైద్య సిబ్బంది సహకారంతో ఇంటింటి సర్వే ద్వారా ఆరోగ్య వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది హాజరు పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ వైరింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీరును ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్ వలి, ఏపీవో బొడిగె రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 26 (చిక్కిరి శ్రీకాంత్)



శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కాలనీలో ముప్పై లక్షల రూపయులు నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, సిహెచ్. భాస్కర్, యాదగిరి, సంగమేష్, మల్లేష్ గౌడ్, రమేష్, జనార్దన్, నవీన్ రెడ్డి, గుప్త, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

పోతరవేని క్రాంతి – మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 26



నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి నిధులు కేటాయించకపోవడంతో సిగ్గుచేటు ..ప్రభుత్వం ఏర్పాటు లో మత్స్య కార్మికులు తమ వంతు సహకారం అందించిన విషయం మరువరాదు.. ఈ శాఖలో ముదిరాజ్ లు బెస్త ఎస్సీ ఎస్టీ మొదలయిన అన్ని బలహీనవర్గాల కులాలు ఉన్నందున ప్రభుత్వం లో మత్స్యశాఖ అతి కీలకమయినా కూడా మా మత్స్యశాఖ కు నిధులు కేటాయించక పోవడం శోచనీయం ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే...అంతేకాకుండా నూతన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అయిన ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీ ఊసే లేదు ..గత ప్రభుత్వం మత్స్య శాఖ కు నిధులు కేటాయించడమే కాక కార్మికుల జీవనోపాధికి అనేక ప్రజా పథకాలను ( వెహికిల్స్ ఎక్స్ ఎల్ బైక్స్ పడవలు వలలు ఐస్ ఫ్యాక్టరీ కోల్డ్ స్టోరేజ్ బాక్సులు రక్షణ వలయాలు) ప్రవేశపెట్టడం జరిగింది కొత్త ప్రభుత్వంలో మత్స్యకార్మికులు ఎన్నో ఆశలతో బడ్జెట్ లో నిధులు కేటాయించి కొత్త పథకాలు ప్రవేశపెడుతారని కలలు కన్న కార్మికుల ఆశల్లో నీళ్ళు చల్లుతూ నిరాశపరచడమే కాకుండా ప్రతి సంవత్సరం జరిగే చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కూడా ఇప్పటి వరకు చేయక పోవడం ఈ ప్రభుత్వం మత్స్యకార్మికులను చిన్న చూపు చూస్తుంది అనడానికి ఇదే పెద్ద నిదర్శనం..సరైన సమయం లో చేప పిల్లల పంపిణీ చేయకపోతే రాష్ట్రంలోని మత్స్యకార్మికుల కుటుంబాలన్ని దిక్కుతోచక రోడ్డున పడే ప్రమాదం ఉన్నందున మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే మత్స్య కార్మికుల కుటుంబాలను దృష్టి లో పెట్టుకొని మత్స్యశాఖ కు నిధులు కేటాయించే విధంగా చొరవ చూపి రాష్ట్రం లోని మత్స్య కార్మికులను ఆదుకొవాలని కోరనైనది...ఈ కార్యక్రమంలో గాజుల పల్లి మత్స్యశాఖ అధ్యక్షులు కొంగల మహేందర్ డైరెక్టర్లు కుంట బద్రి గుండా సాగర్ సభ్యులు మబ్బు నాగరాజు వేల్పుల పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

/మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో దళితుల సంక్షేమానికి 33,124 కోట్లు కేటాయించిన సందర్భంగా చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపాతి అని దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బక్క శ్రీనాథ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, ఇప్ప వెంకటేష్, తగరం నాగరాజు, దొనకొండ కృష్ణ, చెరుకు లింగస్వామి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్ ,దాసరి గణేష్,దొనకొండ జనార్ధన్, ఊదరి రవి, ఊదరి మహేష్, చెక్క పరమేష్,గోపి,బోయ నవీన్,ఎర్ర శ్రీధర్,మధన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల కష్టాలు పట్టించుకునే నాథుడే లేడు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వము తక్షణం స్పందించి పరిష్కరించాలి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్ద ఎత్తున పేర్కపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం ఆత్మకూరు ఎం మండల పరిధిలోని కురెల్లా గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం గ్రామంలోని పంచాయతీ కార్యదర్శికి విఘ్నేశ్వర్ కి మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వేముల భిక్షం పాల్గొని మాట్లాడుతూ గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలి అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో రోజురోజుకు మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. వాగు పై బ్రిడ్జి నిర్మాణం తక్షణం చేపట్టాలని మరియు స్మశాన వాటిక నీళ్ళ, కరెంటు లేక ప్రజలు ఇబ్బంది వాళ్ళ నిరుపయోగంగా ఉంది తక్షణమే వసతులు కల్పించలని అన్నారు. ప్రభుత్వము ఎన్నికల ముందు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని, అర్హత కలిగి రేషన్ కార్డు లేని పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, అన్ని రకాల పెన్షన్స్ కూడా తక్షణం ఇవ్వాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వము అన్ని గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరినీ సమీకరించి సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం తగిన నిధులు విడుదల చేయాలని కోరినారు. గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని గ్రామాలలో తరచుగా గడ్డి మందు, దోమల నివారణ మందు పిచికారి చేయాలని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోస ం ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయిలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి తూమ్మలగూడెం యాదయ్య,బాషబోయిన రాములు,మద్రిపల్లి మల్లయ్య , మరుపాక సత్తయ్య, బండ బీరయ్య,గుండా రాజు,భాషాబోయా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఆదరించాలి
గోవింద్ జావర్, కైలాష్ ఝూవర్
ప్రజా గొంతుక న్యూస్/మంథని /జులై 26




ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుండడం ఎంతో సంతోషం కనిపిస్తుందని ప్రముఖ సామాజిక కార్యకర్తలు గోవిందు జావర్, కైలాష్ జావర్ లు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నైపుణ్యం కలిగిన నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అలాంటివారికి సహాయం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. స్థానిక శ్రీరామ మెడికల్ షాపు నిర్వహిస్తున్న గోవింద్, కైలాష్ ఝూవర్ లను ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. వారి సోదరుడు దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డ్ సభ్యుడు వినోద్ కుమార్ జావర్ ( లడ్డు బాయ్ ) తాత చగన్ లాల్ జ్ఞాపకార్థం ఇవి అందజేసినట్లు గోవిందు, కైలాషులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దహగం లక్ష్మీ, శ్రీదేవి, రమేష్, సుజాత, రేణుక, విజయ్ కుమార్, చంద్రమౌళి, కృష్ణ, ఫక్రుద్దీన్ లతోపాటు అభినవ్, రాజు, పవన్, నితీష్, వెంకట్, మను సాయి, సంజీవ్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మంథని అసెంబ్లీ అధ్యక్ష బరిలో కుంభం మహేష్ రెడ్డి


ప్రజా గొంతుక న్యూస్/మంథని /జులై 26



కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ అధ్యక్షుడిగా మల్హర్ మండలం కుంభంపల్లి గ్రామానికి చెందిన కుంభం మహేష్ రెడ్డి బరిలో ఉన్నట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేష్ రెడ్డి తెలిపారు. మంథని నియోజకవర్గ యువకుల అభిప్రాయం మేరకు ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల్లో పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రోత్సహించాలని, ఆన్లైన్ ద్వారా తమకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలని మహేష్ రెడ్డి కోరారు.

## అనధికారికంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి

బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 26



మంథని మున్సిపల్ పరిధిలో అనధికారికంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ మరియు మున్సిపల్ కమిషనర్ లకు ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలో శ్రీరామ వాటర్ ప్లాంట్, మధురం వాటర్ ప్లాంట్ తో పాటు 8 వాటర్ ప్లాంట్ లు ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా ప్లాంట్లను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా కెమికల్ వాడుతున్నారని అన్నారు. పరిశుభ్రత పాటించకుండా వాటర్ క్యాన్లను శుభ్రం చేయకుండా పాకురు పట్టిన క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా అధిక ధరలకు నీటిని విక్రయిస్తూ ప్రజలను నిలువు దోపిడీకి గురువు చేస్తున్నారని అన్నారు. మంథనిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల వెలుస్తున్నాయని అన్నారు. వర్షాకాల సమయంలో ఇలాంటి కలుషితమైన నీరు తాగడం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనధికారికంగా నిర్వహించబడుతున్న వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

# ఆరు గ్యారెంటీల అమలు పై ప్రభుత్వం విఫలం

టిఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్
మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుంది
బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 25/07




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర బడ్జెట్ పై బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు

ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూమహిళలకు నెలకు రూ.2500 సాయం ఏమైంది రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలు నీరుగార్చిందని, ఆత్మస్తుతి, పరనింద అన్న చందంగా ఉందని ఆక్షేపించారు ఆరు గ్యారంటీలు నీరు గారిపోయాయని, సంక్షేమం పడకేసిందని, అంతా అగమ్యగోచరంగా తయారైందని మండిపడ్డారు. బడ్జెట్లో ఆరు గ్యారంటీల ప్రస్తావన లేదన్న ఆయన,ఎన్నికలప్పుడు గ్యారంటీల గారడీ, బడ్జెట్లో అంకెల గారడి అని ప్రజలను బురిడీ కొట్టించేందుకు, భ్రమలు కల్పించేందుకు చేసిన ప్రయత్నం అభివర్ణించారు.కోటి మంది మహిళలకు మహాలక్ష్మి అని చెప్పి నిరాశకు గురి చేశారని పేర్కొన్నారు రూ.4,000 పింఛన్ ఏమైందని  పేదల ప్రభుత్వం, పేదల కోసం అని చెప్పుకునే అర్హత లేదని మండిపడ్డారు గత ప్రభుత్వంపై విమర్శలు తప్ప, హామీల అమలుపై సర్కార్కు దృష్టి లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు తమదిగా చెప్పుకుంటున్నారని గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని కూడా తమ అభివృద్ధిగా చెప్పుకునే ప్రయత్నం చేశారని వ్యాఖ్యానించారు.పదేళ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలన కారణంగానే తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన ఉందని రాష్ట్ర స్థూల ఉత్పత్తి 3 రెట్లు పెరిగిందంటే తమ ప్రభుత్వ పని తీరు కాదా అని ప్రశ్నించారు.పదేళ్లలో పని జరగలేదని చెబితే ప్రజలు నవ్వుకోరా అన్నారు బడ్జెట్ ప్రసంగంలో చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజాలవుతాయా అని అడిగారు.రైతు రుణమాఫీ విషయంలో దేవుళ్లపై ఒట్టు పెట్టి బడ్జెట్లో రూ.15,479 కోట్లు మాత్రమేకేటాయించారని,ఏకకాలంలో రూ.31 వేల కోట్లు ఎలా మాఫీ చేస్తారని ప్రశ్నించారు.కోతలు పెట్టడానికి నాటకాలు ఆడుతున్నారని, రాహుల్, ప్రియాంక ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని అన్నారు. నీటి పారుదలకు కేటాయింపులు తగ్గాయని, ఫించన్లకు తక్కువ మొత్తం కేటాయించడమంటే కొత్త పింఛన్లు ఇవ్వబోరని వ్యాఖ్యానించారు. పీఆర్సీ ప్రస్తావన, నిధుల కేటాయింపు లేదని, 5 డీఏల గురించి నోరు విప్పలేదని, కొత్త ఉద్యోగులకు సరిపడా నిధులు లేవ అని అన్నారు. ఎక్సైజ్ పన్ను ద్వారా రూ.7,045 కోట్లకు పైగా ఆదాయం పెంచుకుంటామని పెట్టారని, అంటే తాగుబోతు తెలంగాణ చేస్తారా అని  ప్రశ్నించారు. మద్యంపై రూ.14 వేల కోట్లు ఎక్కువగా సంపాదించాలని అనుకుంటున్నారా అని అడిగారు. ప్రజలపై పన్నుల భారం వేస్తామని బడ్జెట్లో చెప్పకనే చెప్పారని ఆరోపించారు.పన్నేతర ఆదాయం రూ.35 వేల కోట్లు ఎలా వస్తుందని, భూములు అమ్ముతారా అని అడిగారు. రాష్ట్రంలోని భూములు అన్నీ అమ్ముతారని, భూముల అమ్మకానికి రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారుకేంద్రం నుంచి నిరుడు రూ.9729 కోట్ల గ్రాంట్లు వస్తే, ఇప్పుడు ఏకంగా రూ.21,636 కోట్లు పెట్టారని, ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. అంతా అంకెల గారడీ చేశారని, చివరకు ఆదాయం రాక ఏదో పథకానికి కోతలు పెడతారని హరీశ్రావు ఆందోళన వ్యక్తం చేశారు  నగదుపై వడ్డీ ద్వారా  605 కోట్లు రూపాయలు వస్తుందని పెట్టారని నిరుడు రూ.24 లక్షలు నెగెటివ్ వచ్చాయని గుర్తు చేశారు ఈ ఏడాది అప్పులపై వడ్డీలు రూ.17,729 కోట్లు, అసలు రూ.13,117 కోట్లు కట్టాలని సీఎం, డిప్యూటీ సీఎం 7000 కోట్లు కడుతున్నామని చెప్పారని ఆక్షేపించారు. గత ప్రభుత్వం పల్లెలకు మౌలిక వసతులు కల్పించలేదని చెబితే ఎవరైనా నమ్ముతారా అన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలల్లో 8 పైసలు కూడా పంచాయతీలకు ఇవ్వకపోగా కేంద్రం నుంచి వచ్చిన నిధులు కూడా ఆపారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూతాటి రమేష్ నమిత బాజీ అశోక్ బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అరికెళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఎస్ సి మెమో పోయినది దొరికిన వాళ్ళు ఫోన్ చేయండి

ప్రజా గొంతుక/మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల రాజశేఖర్ తండ్రి తిరుపతయ్య శుక్రవారం నాడు మర్రిగూడ నుండి లెంకలపల్లి గ్రామానికి బైక్ పై వస్తుండగా మార్గమధ్యలో ఎస్ ఎస్ సి మెమో పోయినది కావున ఎవరికైనా దొరికినచో ఈ కింద ఫోన్ నెంబర్ 8186904126,9390937968 కు ఫోన్ చేయగలరు అని కోరారు.



## తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం వచ్చే పంటలు వేయాలి

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:  గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయంతో వరి పంటలే కాకుండా, తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్, వేరుశనగ పంటలు, ఉద్యానవనం సంబంధించిన పంటలు పండించి జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని ఎన్. లక్ష్మీపురం గ్రామంలో గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయ పథకం అమలుతీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజన రైతులకు పలు సూచనలు ఇస్తూ రైతు ఉత్పత్తి సంఘం పరిధిలో గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయం  ద్వారా పంటలు పండించుకుంటే భూసారం కూడా శక్తిని కోల్పోదని అన్నారు. అనంతరం గోశాలను పరిశీలించి పల్లె ప్రాంతాలలో ఎక్కువ శాతం గోవులను పెంచుతారని, గోవుల వలన పేడ, జీవామృతం, ఘనామృతం తయారు చేసుకొని పంటలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చనీ, ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు గడుస్తున్న గిరిజన రైతు ఎర్రం సత్తిబాబును ఆయన అభినందించారు. అనంతరం రైతులకు సంబంధించిన చేపల చెరువును పరిశీలించి ప్రమాదకరమైన వ్యర్థాలను వేసి చేపల పెంపకం చేయకూడదని, ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని చేపలకి వేసి చేపల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం గిరిజన రైతుల పంట పొలాలకు నీరు సరఫరా చేయడానికి త్రీఫేస్ లైన్ కరెంటు సౌకర్యమును పరిశీలించగా, ఐటీడీఏ ద్వారా గిరిజన రైతులను గుర్తించి త్రీఫేస్ సౌకర్యం కల్పించడం వలన మా పంట పొలాలకు సులభంగా నీటి సరఫరా వేసి పంటలు పండించుకుంటున్నామని, పంట పొలాలకు నీటి సమస్య లేదని గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ  ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. గోదావరి వరదల వలన సింగారం బ్రిడ్జి కూలిపోవడం వలన ఎన్. లక్ష్మీపురం గ్రామానికి వెళ్లడానికి గిరిజనులకు రహదారి సౌకర్యం లేదని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, బ్రిడ్జి నిర్మాణం వలన ఉపాధ్యాయులకు కానీ, గిరిజన రైతులకు కానీ, పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు, ఆసుపత్రులకు వెళ్లడానికి మంచి సౌకర్యంగా ఉంటుందని గిరిజనులు పిఓ దృష్టికి తీసుకురాగా త్వరలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం జిపిఎస్ పాఠశాలను సందర్శించి పిల్లల యొక్క నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గిరిజనులు పంట పొలాలలో వేసే వరి నాట్ల పనితీరును మరియు జీవామృతం తయారు చేసే ఫారం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి భాస్కర్, ఉద్యానవన అధికారి/ఏ టి డి ఓ అశోక్, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన అంబేద్కర్ భవన నిర్మాణం



తొందరలో పూర్తి చేయాలి
దళిత సంఘ నాయకుడు మారపల్లి సుధాకర్
ప్రజాగొంతుక ప్రతినిధి : శాయంపేట 26/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని దళిత కాలనీలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణం అర్ధాంతరంగా మధ్యలోనే పనులు ఆపివేశారు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతులు మీదుగా శంకుస్థాపన చేసి నిర్మాణం పనులు చేపట్టారు కానీ భవన నిర్మాణం మధ్యలోనే ఆపేశారు కాంట్రాక్టర్లకు అధికారులకి తెలియజేసిన కూడా ఎవరు పట్టించుకోలేదు ఇప్పటికైనా ఆగిపోయినటువంటి అంబేద్కర్ భవన నిర్మాణాన్ని తొందరగా పూర్తిచేయాలని కాలనీవాసులు యువకులు కోరుకుంటున్నారని అంబేద్కర్ భవన నిర్మాణం యువకులకు కాలనీవాసులకు అందరికీ ఎంతో ఉపయోగపడుతుంది కావున తొందరగా పూర్తి చేసేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి భవనాన్ని తొందరగా నిర్మించాలని జీవన్ నగర్ కాలనీ వాసులు మొరపెట్టుకుంటున్నారు అని సుధాకర్ సుధాకర్ తెలిపారు

## ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు ప్రతి గ్రామ గ్రామాన నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 26

పాత్రికేయ మిత్రులకు సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం చేపట్టాలి వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం ఎం ఆర్ పి ఎస్ వీహెచ్పీఎస్ చేసే పోరాటంలో భాగస్వామ్యం కావాలిఅబ్రహం మాదిగఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సంగారెడ్డిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక నీతి సూర్యుడు మందకృష్ణ మాది ఆదేశాల మేరకు ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంజీరా హోటల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం ఎం ఆర్ పి ఎస్  జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చంద్ర మాదిగ  అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ  హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం ప్రతి గ్రామ గ్రామాన చేపట్టాలని అలాగే ఎమ్మార్పీఎస్ జండా గద్దెలుగ్రామ గ్రామాన నిర్మించి ఆవిష్కరణ చేయాలని 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చిందని వచ్చేనెల ఆఖరి వారంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి నాయకుడు బాధ్యతగా పటిష్టమైన నిర్మాణం చేయలని పిలుపునిచ్చారు ఇట్టి సమావేశంలో మైసగళ్ళ బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు సడకుల క్రిష్ణ మాదిగఎం ఎస్ పి  రాష్ట్ర నాయకులు గంధగళ్ళ వీరయ్య మాదిగాఎమ్మెస్ పి  అధ్యక్షులు ముత్తరగళ్ళ రాజు మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధ గళ్ళ ప్రసాద్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిన్నారం మండల కన్వీనర్ ఏసు మాదిగఎమ్మెస్ పి అమీన్పూర్ మండల్ ముక్కగళ్ళ బిక్షపతి మాదిగ మోహన్ మాదిగ,డప్పు సత్యం మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు సామాజిక ఉద్యమ నమస్కారాలతోమీ మైసగళ్ళ  బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

## యదేచ్ఛగా డ్రైనేజీ పై అక్రమ నిర్మాణం





ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జూలై 26/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో అక్రమంగా డ్రైనేజ్ పై రెస్టారెంట్ నిర్మాణం గత నెల రోజులుగా ఇదేచ్ఛగా కొనసాగుతుంది .  దీనిపై శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామిని డ్రైనేజ్ పై అక్రమంగా నిర్మిస్తున్న రెస్టారెంట్ పై  వివరణ కోరగా ఎటువంటి నిర్మాణాలకు గాని రెస్టారెంట్లకు కానీ అనుమతులు మేము ఇవ్వలేదని వారు ఇప్పటివరకు దరఖాస్తు కూడా చేసుకున్న దాఖలాలు లేవని డ్రైనేజీ పై నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవడానికి ప్రస్తుతం ఉన్న టిపిఓ బదిలీపై వెళ్లారని నూతనంగా టిపిఓ వచ్చిన తర్వాత మురుగు కాలువ పై అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని కచ్చితంగా తొలగిస్తామని వాటికి ఎటువంటి అనుమతులు లేవని వారు తెలియజేశారు . అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని మున్సిపాలిటీలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు మున్సిపాలిటీ కి సహకరించాలని కమిషనర్ కోరారు .

# బడ్జెట్లో వ్యవసారంగానికే పెద్ద పీట రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ప్రజా ప్రభుత్వాన్ని చూసి జీర్ణించుకోలేకపోతున్న బీఆర్ఎస్ పార్టీ
ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో, అనాలోచితం నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను స్వాగతించకుండా పథకాలకు కోత పెట్టారు అనడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.కష్టపడి ఒక్కో మెట్టు ఎక్కుతూ సీఎం అయిన రేవంత్ రెడ్డిని చూసి ఓర్వలేక పోతున్నారని, అందుకే ప్రతి పక్ష నేతగా అసెంబ్లీకి రాకుండా ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. గత పదేండ్ల రాచరిక పాలన కాలంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చేసింది శూన్యమని, ఒక్క ఎకరాకు కూడా నీళ్లు అందించలేకపోయారని అయన తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కుర్చీ వేసుకొని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన కెసిఆర్ ఆమాటలను నిలుపుకోలేకపోయారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసి రైతుల నేస్తం అని నిరూపించిన కాంగ్రెస్ పార్టీ, బడ్జెట్లో వ్యవసాయ రంగానికి దాదాపు 28% కేటాయింపులు చేసి రైతుల పక్షపాతి అని మరోసారినిరూపించుకుంది.గత ప్రభుత్వం వ్యవసారంగానికి 26,831 కోట్ల రూపాయలను కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఏకంగా 71,684 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం 6,71,751 కోట్ల రూపాయలు అప్పులు చేసి పోయిందని తెలిపారు. అయితే ఈ ఆరు నెలల్లో 42,592 కోట్ల రూపాయలను తిరిగి చెల్లించగలరు గొప్ప విషయమని కొనియాడారు.గత అప్పులను తీర్చడం తో పాటు సంక్షేమాన్ని కూడా మరవకుండా ముందుకు వెళ్ళటం సవాలుతో కూడుకున్న పని కానీ రేవంత్ రెడ్డి నేతృతంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.

# రోడ్డు ఇలా ప్రయాణం ఎలా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రాయికల్ నుండి బోర్నపల్లి (ఆర్ అండ్ బి )రోడ్డులో గతంలో లో లెవెల్ వంతెన వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని దానిని తీసివేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కు గడిచిన మూడు సంవత్సరాల కింద పనులు మొదలు పెట్టిన ఇప్పటివరకు పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ రహదారి జిల్లాలను కలుపుతూ రద్దీగా ఉంటుంది దీని గుండా రోజుకు కనీసం 20 నుండి 30 వేల ప్రయాణికులు ప్రయాణిస్తారు ఇలాంటి రోడ్డు పరిస్థితిని ఉన్నత అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పత్రిక ముఖంగా కూడా వార్తలు వచ్చిన అధికారుల్లో చలనం రాలేదు ప్రజల ఇబ్బందులు వారికి పట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు వర్షాకాలం వచ్చిందంటే చాలు రెండు ఫీట్ల లోతుల గుంతలతో రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణికులకు నరకయాతన పడుతూ ప్రయాణం కోనసాగించవలసి వస్తుంది ఆదిమరచి ప్రయాణిస్తే అంతే సంగతులు అని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బ్రిడ్జి వద్ద రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుకుంటున్నారు.

# ఘనంగా కార్గిల్ అమరవీరులకు నివాళి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమికొట్టిన భారత సైన్యం వీర పరాక్రమానికి ప్రతీక కార్గిల్ యుద్ధం.. సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ అచ్చంపేట మండలంలోని ఐనోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి,విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కాట్రావత్ తుకారం నాయక్ మాట్లాడుతూ "మన సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్‌కు నివాళులర్పిస్తున్నామని వారి త్యాగం, శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్. జై భారత్" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు,రాములు, బలరాం,సూర్య నారాయణ,శంకరయ్య, నను,గుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ మాజీ ఉప సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బొమ్మ మైసయ్య పెద్ద కుమారుడి ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొని నూతన వధువువారులను ఆశీర్వదించిన చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆకుల ఇంద్రసే నా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి, ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జయహెూ భారత్




భారత క్రీడాకారులకు అల్ ది బెస్ట్
ప్రజా గొంతుక న్యూస్ , యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

పి ఈ టి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాతి మల్లేషం గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫ్రాన్స్ లో జరిగే విశ్వ క్రీడలలో సత్తా చాటాలి అని ఫ్రాన్స్ దేశ రాజధాని ప్యారిస్ లో ప్రారంభ మవుతున్నా ఈ ఒలింపిక్స్ లో 16 క్రీడా%శీ%శాల్లో భారత్ నుండి 117 మంది క్రీడాకారులు పాల్గొ%శీ%టున్నారు అని అన్నారు . ఈ సారి మనకు పతకాలు హాకీ, జావిలిన్ త్రో లో నీరజ్ చోప్రా , బాడ్మింటన్ లో పి.వి సింధు, బాక్సింగ్ లో నిఖత్ జరీనా , జ్యోతి యారాజీ అథ్లెటిక్స్,సాత్విక్ చిరాగ్,అర్చరి విభాగం లో మనకు పతకాలు వొస్తాయని నమ్మకం ఉంది అని అన్నారు . మన తెలంగాణ రాష్ట్ర%శీ%లో ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో క్రీడా ర%శీ%గానికి పెద్దపిటవేసి క్రీడారంగాన్నిమరియు క్రీడా కారులను ఏ%శీ%తగానో ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు . స్పోర్ట్స్ అథారిటీ అఫ్ చైర్మన్ శివసేనా రెడ్డికి పి ఈ టి స్ తరుపున ధన్యవాదములు.మన తెలుగు క్రీడాకారులు నిఖత్ జరీనా, పి.వి సింధు, ఇషాసింగ్, శ్రీజ లకి ఆల్ ద బెస్ట్ చెప్పారు .

# హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా రవీంద్రనాథ్ బాధ్యతల స్వీకరణ



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా వి రవీంద్రనాథ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హుజురాబాద్ ఇన్చార్జి డిపో మేనేజర్ గా గత కొన్ని నేలాలుగా హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లు కొనసాగుతుండగా, పూర్తిస్థాయి డిపో మేనేజర్ గా మంచి ర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న వి రవీంద్రనాథ్ ను హుజురాబాద్ డిపో మేనేజర్ గా బదిలీ చేయగా ఆయన ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తానని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అన్ని వర్గాల వారిని కలుపుకొని డిపో అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. హుజురాబాద్ డిపో నుండి ఏ ఏ ప్రాంతాలకు బస్సు సౌకర్యం అవసరం ఉంటుందో ఉద్యోగులను, కార్మికులను, నాయకులను, ప్రజలను అడిగి తెలుసుకుని తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతకుముందు ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ప్రతి చోటికి బస్సును తిప్పేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు సంస్థ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసి డిపోను రీజియన్ లోనే కాక రాష్ట్రంలోనే ముందువరుసలో నిలపాలని డిఎం సూచించారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్ ను ఆర్టీసీ ఏడీఎం సత్యనారాయణ, టిఐ2 ఎల్ సారయ్య, ఉద్యోగులు టిఎస్ సింగ్, రాములు, అశోక్, రెడ్డి, ఉపేందర్, కిషోర్, రవీందర్, తదితర సిబ్బంది ఆయనను కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

# మా మీద కోపం రైతుల మీద చూపించకండి

కాళేశ్వరంలోని లక్ష్మి పంప్ హౌస్ ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలి
అసెంబ్లీ సమావేశాల్లోపు నీళ్లు ఇవ్వకపోతే రైతులతో వచ్చి పంపులు ఆన్ చేస్తా
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తో మా అందరిపై కోపం ఉంటే మా మీదే చూపించాలి తప్పా రైతుల మీద కాదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గ రైతులకు నీళు అందగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మి పంప్ హౌస్ వద్ద 17 పంపులు రెడీగా ఉన్నాయని వెంటనే పంపులను ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరం నుండి లక్ష్మి పంప్ హౌస్ వెంటనే ఆన్ చేసి మిడ్ మానేరుతో పాటు ఎల్ఎండి నింపినట్లయితే హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో నీళ్లు అందుతాయి అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా వరకు రైతులు వేలే ఎకరాల్లో నాట్లు వేసి ఉన్నారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు కోదాడ వరకు ఈ నీళ్లు అందుతాయి అన్నారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి అయ్యే లోపు పంప్ హౌస్ లు ఆన్ చేయకపోతే అసెంబ్లీ తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులందరినీ తీసుకువచ్చి పంప్ హౌస్ ఆన్ చేసి మిడ్ మానేరు, ఎల్ఎండి నింపుతామని హెచ్చరించారు.

# ఉద్యమకారుల ఊసే. లేదు

సంగిశెట్టి క్రిస్టఫర్
యాదాద్రి భువనగిరి జూలై 26 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర బడ్జెట్. లో తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడం బాధాకరమని దశాబ్ద కాలంగా నిరాదరణకు గురైన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం.గుర్తిస్తామని చెప్పడంతో ప్రభుత్వం పై ఆశలు రేకెత్తాయి కానీ బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడంతో నిరాశపరిచింది. అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు

# పంచాయితీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నందున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకు చేరిన న్యాయవాదుల దర్నా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని సాగుతున్న న్యాయవాదుల ధర్నా కార్యక్రమం మూడవ రోజుకు చేరింది. ఈరోజు చౌటుప్పల్లో సీనియర్ సివిల్ జెడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలని మరియు జీవో నెంబర్ 50 రద్దు చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం మరియు ఆర్డీవో చౌటుప్పల గారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. అదేవిధంగా కోర్టు ముందు కూడా రోజు మాదిరిగానే న్యాయవాదులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్ సహాయ కార్యదర్శి జిల్లా రమేష్ లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కర్తి శేఖర్ లేడి రిప్రెసెంటేటివ్ అల్లి స్వాతి న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి ఎలమొని శ్రీనివాస్ బాల్యం వెంకటాచలం వాకిటి నరసింహారెడ్డి పాల పరమేష్ తడక మోహన్ బిక్షమయ్య ఎస్సార్ బిక్షపతి గంగాదేవి రవీందర్ దేశ బోయిన శ్రీశైలం బడుగు శ్రీకాంత్ ఎండి ఖయ్యూం చామట్ల జంగయ్య అయితవోని శ్రీకాంత్ గద్దాసు రాఘవేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# పేదలు ధనికుల మధ్యన పోరాటం సిపిఐ తోటే సాధ్యం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలోనెక్కొండలో సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభించారు అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ సీపీఐ రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు నెక్కొండ మండల కేంద్రంలో ప్రారంభమయ్యాయి ఈ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అద్యక్షత వహించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని పాలకులు పేదల అభివృద్ధిని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన ప్రజల మధ్య రోజూవారి ఆదాయం వ్యత్యాసం వేల రెట్లు ఎక్కువగా ఉందని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు ఈ క్రమంలో దేశంలోని భూర్జువా రాజకీయ పార్టీలు కులం మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తూ దోపిడీ పై తిరుగుబాటు చేయకుండా అడ్డుకుంటున్నారని ఈ తరుణంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కులం మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు కేంద్రంలో గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, తిరిగి మరోసారి వారి అండతోనే అధికారంలోకి వచ్చి వారి మేలుకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమని గడిచిన లోక్ సభ ఎన్నికలలో దేశ ప్రజలు మోడీ కి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారుకేంద్రంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇందుకు నిదర్శన మని తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తీరని ద్రోహం తలపెట్టినా బీజేపీ ఎంపీలు, నాయకులు వంత పాడడం శోచనీయమన్నారుతెలంగాణ విభజన హామీలు నెరవేర్చకున్నా కేంద్ర ప్రభుత్వానికి భజన చేస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు పేదలు కష్ట జీవుల కోసం రానున్న రోజులలో పార్టీ ల బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, జిల్లా సమితి సభ్యులు ఆరెల్లి రవి, మియాపురం గోవర్ధన్, గడ్డం యాకయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, లాదెళ్ల శరత్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, అయితే యాకోబు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, దామర కృష్ణ, మైధం యాకయ్య,సింగం వెంకటలక్ష్మి ,నీరెటి రజిత ఫాయాజ్ శ్రీలత సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# కనీస వసతులు లేని గిరిజన తండా

ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి





భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ కి చెందిన నరహరితండా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న వర్షానికే రోడ్డు చిత్తడిగా మారి అవస్థలు పడుతున్నామని రోడ్డుపైన ఉన్న బురద నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. తండా నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముల్కనూర్ వెళ్లడానికి రోడ్డు సరిగా లేక నానా తిప్పలు పడుతున్నామని, గత ప్రభుత్వంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం మెరుగుపడలేదని తండా ప్రజలు వాపోయారు. మిషన్ భగీరథ నీరు కూడా రావడంలేదని తాగడానికి, వాడుకోవడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తండాలో డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు చెలరేగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గిరిజన తండాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తమ తండాకు బీటీ రోడ్డు, మంచినీటి సౌకర్యం కల్పించి, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మాలోతు సారయ్య రాజేందర్ మాలోతు మణికంత్ అరుణ్ గ్రామస్తులు కోరుతున్నారు.

# అంగన్ వాడి టీచర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



అంగన్వాడీ కేంద్రాన్ని పూర్వ విద్య కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో ప్రీ స్కూల్ విధుల నిర్వహణ పట్ల అంగన్ వాడి టీచర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడీ టీచర్లు సహాయకుల ఖాళీలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా (ప్రీ స్కూల్) గా ఏర్పాటు చేయడంలో ఉద్దేశ్యం ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కు పూర్తిస్థాయిలో అర్థం కావాలని, మాస్టర్ ట్రైనర్లు క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్ల విధి నిర్వహణను పరిశీలించి ప్రభుత్వ లక్ష్యాలు అమలవుతున్నాయో లేదో పరిశీలించాలని, అవసరమైన చోట అంగన్వాడీ టీచర్లను (4,5) ను చిన్నచిన్న గ్రూపులుగా చేసి వారికి ప్రీ స్కూల్ టీచర్ శిక్షణ అందజేయాలని అన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ప్రక్రియ 15 రోజులలో పూర్తి చేసి జిల్లాలో క్షేత్రస్థాయిలో 100% ప్రీ స్కూల్ సమర్థవంతంగా నడిచేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలు యూనిఫామ్ ధరించి వచ్చేలా చూడాలని అన్నారు. రాబోయే పది రోజులలో అంగన్వాడీ కేంద్రాలలో పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ లైట్ ఉండేలా చూసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల ఎదుగుదలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలలో అనేమియా, చిన్నపిల్లలలో అండర్ వైట్ , సామ్ ఉన్న పిల్లల పూర్తి వివరాలు సంబంధిత సూపర్వైజర్ దగ్గర ఉండాలని, సామ్ పిల్లల వివరాలను వైద్యశాఖ అధికారులకు అందించాలని, పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషక అందజేయాలని, ఆర్.బి.ఎస్.కే అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సేవలు పూర్తిస్థాయిలో అందుకోవాలని కలెక్టర్ తెలిపారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీ స్త్రీలు రెగ్యులర్గా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలని, గర్భిణీ స్త్రీలు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ కేంద్రం అందించే సేవలు విస్తృతంగా ప్రచారం కల్పించాలి...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సఖి కేంద్రం, తెనుగు వాడలోని అంగన్వాడీ కేంద్రం, శ్రీనివాస థియేటర్ సమీపంలో గల బాలల రక్ష భవన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో మహిళలు ,బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింస ల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని, ప్రతి మహిళకు సఖి కేంద్రం పట్ల అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్లను కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేయాలని, ఇందులో భాగంగా ప్రతిరోజు నిర్దేశించిన కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో రెగ్యులర్ గా పిల్లల ఎదుగుదలను మానిటరీ చేయాలని కలెక్టర్ సూచించారు.బాలల రక్ష భవన్ పరిశీలించిన కలెక్టర్ సంబంధిత కార్యాలయం రికార్డులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని , భవన్ నుంచి చేపట్టాల్సిన హోమ్ విజిట్ లను తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ గా హోమ్ విజిట్ చేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేసి సఖి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రంగంపల్లిలో ఉన్న బాయ్స్ హాస్టల్ ను కలెక్టర్ సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సఖి సెంటర్ కో ఆర్డినేటర్ స్వప్న,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్,దొడ్డిగ్రామాన్నిసందర్శించిన,జపానీయూనివర్సిటీ విద్యార్థిని,విద్యార్థులు.

స్పీడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవి ప్రకాష్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



సేంద్రియ వ్యవసాయంతో – ప్రతి రైతు ఆర్థికంగా బలపడాలి డాక్టర్ అశోక్ సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తస్పీడుస్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థనిర్మూలన కొరకుదత్తతనుతీసుకున్నటువంటి జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండలం నాగరుదొడ్డి గ్రామానికిజపాన్,దేశంకు చెందినటువంటి జపానీ యూనివర్సిటీ నుండీ వచ్చినటువంటివిద్యార్థిని, విద్యార్థులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను మరియుసేంద్రియవ్యవసాయసాగు,గురించితెలుసుకోవడంకొరకుగ్రామాని సందర్శించడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం గురించి తెలుసుకోవడానికి విచ్చేసినటువంటి విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం గురించి తెలియచేయడానికిహైదరాబాద్,నుండివచ్చినటువంటిసీనియర్,వ్యవసాయ శాస్త్రవేత్త,డాక్టర్ అశోక్ మీడియాకు తెలియజేస్తూ,సేంద్రియ వ్యవసాయం చేయడం చాలాసులభపద్ధతిమరియుతక్కువపెట్టుబడితో సేంద్రియవ్యవసాయంనుచేయవచ్చునని,సేంద్రియవ్యవసాయంచేయడంవలనరైతులుతక్కువపెట్టుబడితో రాబడి ఎక్కువగా ఉంటుందనీ రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు వాడవలసిన అవసరంఉండదనీ,అధిక రసాయన ఎరువులు మరియుఅధికక్రిమిసంహారకఎరువులువాడడం వలనవ్యవసాయభూమిలోని పోషకపదార్థాలు తేమశాతందెబ్బతింటుందనీ రైతులకు పెట్టుబడి ఎక్కువగా అవుతుందనీ పూర్వకాలము భారత దేశంలో వ్యవసాయంను ఆవుపేడ,ఆవుమూత్రంతో,వానపాములతో,ఆకులతోసేంద్రియఎరువులుగామార్చుకొనిసేంద్రియ వ్యవసాయని మన పూర్వీకులు పెద్దలు, సాగుచేసేవారనీవ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ తెలియజేశారు.సేంద్రియ వ్యవసాయం ద్వారాపండించినటువంటి పంటలు శ్రేష్ఠమైనవి మరియుమానవమనుగడకు ఎలాంటి ముప్పు వాటిల్లేది కాదు కనుక ప్రతిరైతురసాయనఎరువులుమరియుక్రిమిసంహారక మందులను వాడకుండగా సేంద్రియ వ్యవసాయంను సాగు చేసుకోవాలని ప్రతి రైతు ఆర్థికంగా బలపడాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్.అశోక్,తెలియజ చేశారు.ఈ సందర్భంగా స్పీడ్ స్వచ్ఛందసంస్థఅధ్యక్షులు రవి ప్రకాష్ జపాని యూనివర్సిటీవిద్యార్థులకుసేంద్రియవ్యవసాయసాగుపద్ధతులు గురించి తెలియజేసిక్షేత్రస్థాయిలో నాగర్,దొడ్డిగ్రామంరైతులుసాగుచేస్తున్నటువంటి ఆర్గానిక్,పత్తిపొలాలనుచూయించడంజరిగినది. అంతరం విద్యార్థులు రైతులతో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల టీం లీడర్ ఇనాగాకి, వివాసకి, డాక్టర్ అరుణ్, స్పీడు సంస్థ అధ్యక్షులు రవి ప్రకాష్,గ్రామ రైతులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు

## సైబర్ నేరాలు గంజాయి ఉపయోగంపై

# "అవగాహన సదస్సు"



14వ డివిజన్ బాలాజీ నగర్ లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈస్ట్ జోన్ ఏసిపి తిరుపతి

వరంగల్, జూలై 26 (ప్రజా గొంతుక):వరంగల్ నగరంలోని వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల బాలాజీ నగర్ 100 ఫీట్ల రోడ్డు సర్కిల్ వద్ద శుక్రవారం ఈస్ట్ జోన్ ఏసీబీ తిరుపతి సైబర్ నేరాలపై గంజాయి ఉపయోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. అదేవిధంగా గంజాయి ఉపయోగంపై వివరించారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగంగా జీవించాలని చూస్తూ చూస్తూ బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏసిపి తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల సీఐ పులి రమేష్, ఎస్సై పోగుల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్ అది ప్రజల బడ్జెట్ కాదు...



కేవలం కాంగ్రెస్ నాయకుల బడ్జెట్ మాత్రమే

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండల బీజేపీ అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ,, పెద్దపల్లి ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్నా పెద్దపల్లి బస్సు డిపో గురించి నిన్న జరిగిన తెలంగాణ బడ్జెట్లో ప్రస్తావన లేదు,వర్ష కాలం మొదలై సిజనల్ వ్యాధులు విస్తురిస్తున్న, వాటి నివారణ అసలు ప్రస్తావన చేయలేదు అలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారి మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీలు ,నిరుద్యోగ భృతి ,చేయుత పెన్షన్ల పెంపు ,బాలికలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం ప్రస్తావన లేదు అలాగే ఆటో డ్రైవర్లకు డ్రైవర్ భృతి లేదు సిఎం రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో 119 నియోజకవర్గాలు ఉండగా కానీ ఒక్క కొడంగల్ నియోజకవర్గానికి పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించారు అలాగే పెద్దపల్లి ఊసే తీయలేదు కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు లోని ఎమ్మెల్యేలు అందరూ కూడా వెంటనే పెద్దపల్లి పార్లమెంటు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో నిధులు లేకపోవడం అన్యాయం

శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం జరిగిందని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అందుకు ఆ పార్టీలో ఉన్న ఆర్యవైశ్యులు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్న తరుణంలో బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ఆర్యవైశ్యుల్లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని వారికి కార్పొరేషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రభుత్వం కు ఆర్యవైశ్యులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలన్నారు.

## 156 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు...

డి.ఈ.ఓ –డి.మాధవి.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో డిఎస్సీ పరీక్షకు 156 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 185 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 156 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జేఎన్టీయూలో 100 మంది అభ్యర్థులకు 82 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో 85 మంది అభ్యర్థులకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 27 న ఛలో కలెక్టరేట్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జులై 27 శనివారం చలో కలెక్టరేట్ కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు . శుక్రవారం వియన్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశ%శీ% లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తానన్న రేవంత్ సర్కార్ నిధులు కేటాయించడంలో విఫలమైందన్నారు . రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. దీని ద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతి గదుల నిర్మాణాలను చేపట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచి వసతి గృహాలకు మరియు గురుకులాలకు పక్కా భవనాల నిర్మించాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యాసంస్థల్లో , గురుకులాల్లో విద్యార్థుల అనుమానస్పద మృతుల పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లతో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కంపసాటి విష్ణు, ధరావత్ తన్వేష్ , అక్కినపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు నుండి కింద పడి మహిల మృతి



గోపాల్ పేట:- బస్సు ఫుట్ బోర్డు నుండి కిందపడి మహిళా మృతి చెందింన ఘటన మండలంలోని తాడిపర్తి గ్రామంలో చోటుచేసుకుంది ఎస్ఐ హరిప్రసాద్ వివరాల మేరకు చెన్నారం గ్రామానికి చెందిన బంకల పెంటమ్మ 49 ఆమె కుమారుడు శశాంక్ 04 ఇద్దరు కలిసి తన అక్క గంగమ్మ ను చూడటానికి తాడిపర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సు లో వచ్చింది వెనక సీట్లో కూర్చోవడం వలన ముందుకు వచ్చేలోపు బస్సు బస్ స్టాప్ దాటి ముందుకు వెళ్ళింది బస్సు దిగడానికి డోర్ దగ్గరికి రాగా బస్సుకు డోర్లు లేనందు వలన డ్రైవర్ జాగ్రత్తగా బస్సు నడపడం తో ప్రమాదవశాత్తు మృతురాలు బస్సు నుండి కింద పడి తీవ్రంగా గాయపడింది చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వాద్యం కోసం ఉస్మానియా హాస్పిటల్ లో చేర్పించారు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 1 గంటలకు మృతి చెందింది పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అప్పగించారు భర్త బంకల పౌలు ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## రైతులకు యూరియా పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్

కంగ్టి మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మారుతి రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సోసైటీలో ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. రైతులకు సరిపడ యూరియా డిఎపి అందుబాటులో ఉందని, రైతులందరికీ అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. పంపిణీ కార్యక్రమంలో రైతులు , పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉట్ల బోనాల పండుగ కు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం.



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 26 (చిక్కిరి శ్రీకాంత్)

ఊట్ల గ్రామంలో ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగ కు ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజుని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్ వావిలాల్ వావిలాల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ మధుర పటేల్ మాణిక్యం రాజు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు సీనియర్ నాయకులు బొగురు సత్యనారాయణ పూజారి బిక్షపతి బోగురు మల్లేశం బుష్ బిక్షపతి బోగురు బాలేశ బుష్ శ్రీశైలం సుంకర బోయిన స్వామి పూజారి రవి చిరుమని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే...సారు మా పొలాలకు నీళ్లు ఇయ్యండి

ఆయకట్టు రైతుల గోస పట్టించుకోరా...

ముఖమామిడి ప్రాజెక్ట్ మరో పెద్ద వాగు ప్రాజెక్టు పరిస్థితిఅయోమయంలో ఆయకట్టు రైతులురైతులు వేసవి కాలం నుండి మోత్తుకున్నా పట్టించుకొని వైనం

ప్రజా గొంతుక జులై 26 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ములకలపల్లి మండలంలో ముఖమామిడి ప్రాజెక్ట్ మరో పెద్దవాగు ప్రాజెక్ట్ సంఘటన పునరావృతం అవుతోంది ఏమో అని భయం గుప్పిటిలో ఆయకట్టు రైతులు ప్రజలు.ములకలపల్లి మండలం పరిధి లో ఉన్నా ముకమామిడి ప్రాజెక్ట్ కింద ఉండె ఆయకట్టు రైతులు.గత మూడు నెలల క్రీతం ప్రాజెక్ట్ కింద ఉండె కాలువ పూర్తి గా వర్షానికి కొట్టుకొని పోయి పెద్ద గండ్లు పడ్డాయని,అనేక మందీ ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు ద్రుష్టికి,అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కలిసి కాలువ బాగుచెయ్యాలని .... విన్నమించుకున్నాము.అయ్యిన రైతులా గోస ను పట్టించుకోలేదు.మూడు నెలలో పనులు ప్రారంభించీన పాపాన పోలేదు.దెబ్బతిన్నా కాలువని మండలం లో ఉన్నా వివిధ రాజకీయ పార్టీలు లో ఉన్నా ప్రజాప్రతినిధులు కాని,అధికారులు నిర్లక్ష్యం మూలంగా ఈ ఖరీఫ్ పంటకు సాగునీరూ అంధకుండపోవడము జరిగింది.అని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా యుద్ధప్రతిపాదికన ముకమామిడి ప్రాజెక్ట్ కాలువ బాగు చేసి మట్టిపోయాడం ద్వార ఆయకట్టు కింద ఉన్నా కొంతమంది రైతులకైనా కొన్ని ఎకరాల వరకు అయిన సాగునీటి అందించవచ్చు అని రైతులు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు మెచ్చు వెంకన్న,పైధా కోటేష్,మెచ్చు రాజులు కాకా అబ్బాస్,సోడే రాజులు,కీసరి రాముడు,కుంజా పెద్ద రాముడు,సవలం పాసన్న,సవలం కృష్ణ,సున్నం వీరాస్వామి రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఆహ్వాన పత్రిక అందజేత



మనోహరాబాద్ 26జూలై(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో జరిగే బోనాల పండుగకు ఆహ్వాన పత్రికను బీజేపీ నాయకులకు అందజేసినట్లు రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షుడు,కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు.కాళ్లకల్ పట్టణంలో ఆదివారం 28/07/2024 నాడు ఘనంగా జరిగే బోనాల ఉత్సవాలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లకు ఆహ్వానం పలికినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి భాషాబోయిన చంద్ర శేఖర్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,మాజీ జిల్లా కార్యదర్శి దత్తు ప్రకాష్ లు పాల్గొన్నారు.

# యువ నాయకుడికి నీరాజనం..








## ఘనంగా 41వ పుట్టినరోజు వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/ దుండిగల్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..**

దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడి వేడుకలు ఘనంగా జరిగాయి.. కుటుంబ నేపథ్యం... షామీర్పేట్ లక్ష్మి మల్లయ్య జన్మించిన ఏడో సంతానమైన షామీర్పేట్ హనుమంతరావుకు ఒక అన్న, ఐదుగురు అక్కలు, ఇద్దరు చెల్లెలు, కొడుకు లోకేశ్వరరావు,కూతురు మానస... తెలంగాణ రాష్ట్ర సాధనకై.. తెలంగాణ రాష్ట్ర సాధనకై కేసీఆర్ పెట్టిన టిఆర్ఎస్ పార్టీలో కుత్బుల్లాపూర్ ఇన్చార్జ్ శంబిపూర్ రాజుతో కలిసి తెలంగాణ పోరాటంలో తనదైన శైలిలో హనుమంతరావు ఒక సైనికుడి వలె పోరాటంలో పాలుపంచుకున్నాడు. పార్టీ పెద్దలు చెప్పినట్టుగా నడుచుకుంటూ ఎందరో ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన పార్టీ మారకుండా శంబిపూర్ రాజుకి కుడి భుజంలా తన వెంటే ఉండిపార్టీకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాడు.రాజకీయ ప్రస్థానం... 2014 ఆ సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టాడు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల్లో ప్రతినిత్యం ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ కష్టం వచ్చింది అంటే నేనున్నానని పలికే షామీర్పేట్ హనుమంతరావు. మల్లంపేట్ గ్రామం ఇన్నర్ రింగ్రోడ్ లో ఉండడం గ్రామపంచాయతీ కాస్త మున్సిపాలిటీగా ఏర్పడింది. 2021 వ సంవత్సరంలో22వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం వచ్చింది.జనరల్ లేడీ క్యాటగిరి కావడంతో పార్టీ పెద్దలు మరియు ప్రజల అభిప్రాయం మేరకు తన భార్య అయిన షామీర్పేట్ సంధ్య ను ఎన్నికల బరిలో దింపాడు. శామీర్పేట్ హనుమంతరావు వార్డు మెంబర్ గా ఉన్న హయాంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకొని షామీర్పేట్ సంధ్యను అధిక మెజార్టీతో గెలిపించారు.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకుడికి ఎప్పుడు ప్రజల్లో గుర్తింపు ఉంటుంది అని మళ్లీ రుజువు చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ తన అభిమానులు కొండ శ్రీకాంత్, నవీన్, మాదాస్ అజయ్,అరుణ్, చిటుకుల విజయ్, గ్రామ ప్రజలు మరియు ప్రజా గొంతుక రిపోర్టర్ పెల్లిమెల్లి సురేష్ మా దినపత్రిక తరపున ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



బడ్జెట్లో విద్యారంగానికి న్యాయం జరగలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ స్టాలిన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం కేటాయించనుందని హామీ ఇచ్చి కేవలం రూ. 21,292 కోట్లు కేటాయించారన్నారు.యునివర్సిటీల అభివృద్ధికి రూ. 500కోట్లు కేటాయించినప్పటికీ ఓయూ, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ. 200కోట్లు కేటాయించగా మిగతాయూనివర్సిటీలకు కేవలం రూ. 300 కోట్లుకేటాయిస్తేవిశ్వవిద్యాలయాలు ఏమేరకు అభివృద్ధి సాధించనున్నాయేనేది ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా స్టాలిన్ డిమాండ్ చేశారు.

## ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
100% గర్భిణీ స్త్రీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్ చేయాలి
ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం నిర్వహణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో ఉన్న 100 పడకల మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని అన్నారు.పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రతినెల 200 ప్రసవాలు, మంథని మాతా శిశు ఆసుపత్రి ద్వారా 50 ప్రసవాలు, సుల్తానాబాద్ ఆసుపత్రి ద్వారా 50 ప్రసవాలు నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి 100% ఏఎన్సీ రిజిస్ట్రేషన్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. గర్భిణి మహిళల్లో పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడాలని, బిడ్డ ఎదుగుదలను రెగ్యులర్ చెకప్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిబంధనల ప్రకారం శానిటేషన్ సిబ్బందిని షిఫ్టుల్లో నియమించాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రసవం జరిగే గర్భిణీ స్త్రీలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని, క్లిష్టమైన కేసులను పెద్దపల్లి మాతా శిశువు సంరక్షణ కేంద్రానికి, గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని , గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. జిల్లాలో మరింత మంది మత్తు డాక్టర్, రేడియాలజిస్టు, గైనకాలజిస్ట్ లు అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లాలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులు సొంత ఖర్చులతో ఆశ్రయం ఏర్పాటు



జాడి రాజ్ కుమార్ ని అభినందించిన పలువురు ప్రముఖులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గంగారం గ్రామంలోని దుబ్బగూడంకు చెందిన సల్లూరి వీరమల్లు లస్మక్క దంపతుల ఇల్లు కొద్దీ రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కూలిపోవడంతో వృద్ధ దంపతులు నిరాశ్రయులయ్యారు.దీంతో స్పందించిన గ్రామ యూత్ నాయకులు జాడి రాజకుమార్ సొంత ఖర్చులతో బాధిత కుటుంబానికి భరోసాగా నిలిచారు.సుమారు 30 వేల విలువగలఇంటి సామగ్రి రేకులు పోల్స్ సంబంధిత సామాగ్రిని అందజేశారు.బాధితులకు అండగా నిలిచేందుకు మనవత్వవాదులు ముందుకు రావాలన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సాధ్యమైనంత వరకు తోచిన సాయం అపధలో ఉన్నవారికి అందిస్తామని హామీ ఇచ్చారు. సేవ చేసే గుణం దేవాలయం అని వర్ణించారు. ఎన్నో సేవ కార్యక్రాలు చేస్తున్న రాజ్ కుమార్ ని పలువురు ప్రముఖులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కొత్తూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జలీల్, నాయకులు భీస్మయ్య, అశోక్, స్వామి, రాము, ప్రశాంత్, అశోక్, సురేష్, రాజేందర్, పోశం,అంకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నరేందర్ నాయుడు జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైట్ హౌస్ ఇంచార్జ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టెముక్కుల నరేందర్ నాయుడు జన్మదిన వేడుకలను వైట్ హౌస్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధరావతు వీరన్న నాయక్, సాయి నేత, తదితరులు పాల్గొన్నారు

## మహిళలు శక్తివంతంగా ఎదగాలి

ఏపీఎం పద్మలత







బోనకల్ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో చైతన్య గ్రామ సమైక్య, మేరీ మాత గ్రామ సమైక్య ఆధ్వర్యంలో జరిగిన మహిళా శక్తి మీటింగ్లో పాల్గొన్న ఏపిఎం పద్మలత మాట్లాడుతూ తమలో ఉన్న కొత్త నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలు కాకుండా మీరు చేస్తున్న పనులలో కొత్త నైపుణ్యాన్ని ప్రదర్శించాలని పద్మలత కోరారు. ఈ కార్యక్రమంలో సిసి కే వెంకటేశ్వర్లు, గ్రామ దీపిక జానుపాటి రేణుక, స్నేహాలత మండల అధ్యక్షురాలు మంద రేణుక ,కోశాధికారి లక్ష్మి, జయకుమారి సభ్యులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఐనా రైతులకు ఋణాలు రెన్యువల్ చేసి కొత్త ఋణాలు మంజూరు చేయాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జిల్లా 26: నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్స్, సంబంధిత అధికారులతో డి సి సి, డి ఎల్ ఆర్ సి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ రుణమాఫీపై బ్యాంకులవారీగా రుణమాఫీ నిధులు విడుదల, పంట రుణాల రెన్యువల్, పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ , ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై సమీక్షా చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకులు దగ్గరకు వెళ్లి రెన్యువల్ చేసుకునేట్లు చూడాలని ఆన్నారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యా ధిదారుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంపవలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో రోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించ వలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు, తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్ లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు, పెంచి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు.రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.రుణమాఫీ పొందని రైతులను ఆందోళన చెందకుండా సమాధాన పరిచాల్సిన బాధ్యత బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారుల దేనని అన్నారు.పి ఎం ఈ జి పి, పి ఎం ఎఫ్ ఏం ఈ , ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పై దృష్టి కేంద్రీకరించి అవగాహన కార్యమాలు చేపట్టి అర్హులైన వారికి ఋణములు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో ఎల్డిఎం టి. రాజ్‌కుమార్, ఎల్ డి ఓ ఆర్ బి ఐ ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్, షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర, జిఎం డిఐసి కే. రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, బ్రాంచ్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు అందజేత.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

తమ ప్రథమ కుమారుడు మాదర బోయిన శశి జ్ఞాపా కార్థం పథవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి నగదు తో పాటూ మెమెంటో లు అందించిన కుటుంబసభ్యులు.సుల్తానాబాద్ జెడ్పిహెచ్ఎస్ బాలూరు పాటశాలలో గత సంవత్సరం పదోతరగతిలో అత్యుత్తమ మార్కులు 9.3 గ్రేడ్ సాదించిన సిహెచ్ అంజన్న, 8.3 గ్రేడ్ సాయిగణేష్ ,బి హరిణి, బి అక్షిత , ఎమ్ నవ్య లకు 10 వేల నగధు తో పాటూ జ్ఞాపికలను కుటుంబ సభ్యులు మాదరబోయిన రాజేంద్ర ప్రసాద్ సరోజనీదేవి కుమారులు సునీల్,కిషోర్ అందజేశారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద మాట్లాడుతు ,గత రెండెల్లుగా అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్థులని ప్రోత్సహిస్తున్నారని,తమ పూర్వ విద్యార్థులని చూస్తుంటే తనకు చాలా గర్వంగా ఉందని, ప్రదాన ఉపాధ్యాయురాలు శారద ఆనందం వ్యక్తం చేశారు.ఇధే స్కుల్ లో చదివి జూనియర్ లెక్చరర్ గా జాబ్ పొందిన కుర్నా శ్రీదర్ ని స్కూలు హెచ్ ఎం , ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు జి అంజయ్య .. గంగాదర్ , ప్రభాకర్ రెడ్డి , రఫీక్ . .,సుజాత , సరిత , శ్రీవాణి , అరుణ ,మరియు పూర్వ విద్యార్థులు ..పోలాస ప్రదీప్. కుర్న శ్రీదర్ , లెక్కల సంతోష్ , పడాల రాజ్ కుమార్ ,తధితరులు పాల్గొన్నారు..

# మడకం శ్రీను రవి నీ పరామర్శించిన నాయకులు పాత్రికేయులు




ప్రజా గొంతుక జులై 26 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడకం శ్రీను రవి తనయుల తండ్రి మడకం బొజ్జి.అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పలు నాయకులు మండల పాత్రికేయులు మడకం శ్రీను రవి తనయులను వారి స్వగృహంలో పరామర్శించడం జరిగింది.పరామర్శించిన నాయకులు కల్లూరి కిషోర్ ఈసం శివ ఈసం అశోక్ కారం బాలరాజు సడియం రామకృష్ణ కారం నాగేష్ పాత్రికేయులు పొలిటికల్ పవర్ విలేఖరి కారం వెంకటేష్,మన ప్రగతి మండల విలేఖరి,గంట వెంకటేశ్వర్లు,తెలంగాణ చరిత్ర దినపత్రిక విలేఖరి ఈసం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాజీ సైనికులకు ఘన సన్మానం.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక స్వప్న కాలనీలో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనికులకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు మాట్లాడుతూ, భారత్ పాకిస్తాన్ మధ్య 1998 లో కుదిరిన కాశ్మీర్ శాంతి ఒప్పందం (లాహెూర్ డిక్లరేషన్)ను ఉల్లంఘించి కాశ్మీర్ ను ఆక్రమించుకోవడానికి దొడ్డి దారిన భారత భూభాగంలోని కార్గిల్ సెక్టర్ లో ద్రాస్, బటాలిక్, టైగర్ హిల్స్ వంటి ప్రాంతాలలో పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదులు చొరబడగా తప్పనిసరి పరిస్థితులలో మన భారత దేశం "ఆపరేషన్ విజయ్" పేరుతో దాదాపు రెండు లక్షల మంది సైనికులతో మూడు నెలల పాటు అత్యంత ప్రతికూల పరిస్థితులలో వీరోచితంగా పోరాడి 1999, జులై 26న తిరిగి మన స్థావరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ యుద్ధంలో 527 మంది సైనికులు అమరులైనారు. దేశం కోసం తమ ప్రాణాలకు తెగించి యుద్ధం చేసిన భారత సైనికుల ధైర్య సాహసాలకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ సైనికులు తమను సత్కరించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి,రాయల్ల నవీన్, తమ్మన వేణి సతీష్,మాజీ సైనికులు నారాయణ, వెంకటస్వామి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు-ప్రాణం ముద్దు....



గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన.
ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ,గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దని,అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేశారు. ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమ%శీ% రూరల్ ఎస్సై మల్లేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ ,కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్య పుట్టిన రోజు వేడుకలు

## పుట్టిన రోజు సందర్భంగా రక్త దాన శిబిరం.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 26: ములుగు మండలంలోని, ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో,రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తనయుడు సూర్య జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సుమారు 60 మంది రక్త దానం చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి, కార్యకర్తల మధ్య సంబరాల్లో పాల్గొన్న సూర్య. అనంతరం మాట్లాడుతూ, ములుగు నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, మమ్ముల గుండెల్లో పెట్టుకొని అన్ని విధాలుగా అండగా ఉంటామని, నన్ను ఆశీర్వ దించిన ప్రతిఒక్కరికీ పేరు,పేరున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ, మీకు ఎల్లవేళలా సేవ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కవితకు మరోసారి నిరాశే : కస్టడీ పొడిగించిన అవెన్యూ కోర్టు

ప్రజా గొంతుక న్యూస్/న్యూఢిల్లీ



కవితకు మరోసారి నిరాశేమద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఈడీ, సీబీఐ వద్ద బలమైన సాక్ష్యాలు ఉండడంతో కవిత బెయిల్ పిటిషన్లు తిరస్కర ణకు గురవుతున్నాయని. తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఎమ్మెల్సీ కవిత జ్యుడీ షియల్ కస్టడీని పొడిగిస్తూ శు క్రవారం రోజున మరోసారి ఉత్తర్వు లు జారీ చేశారు .సీబీఐ కేసులో డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత వేసిన పిటిషన్ పై జులై 22న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేశారు.

# యువతి మిస్సింగ్ ......

మనోహరాబాద్ 26జూలై(ప్రజా గొంతుక)



యువతి మిస్సింగ్ అయిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.అదే గ్రామానికి చెందిన తౌటి సౌజన్య(19) అనే యువతి గురువారం రాత్రి ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోయింది.ఆమె తండ్రి తౌటి స్వామి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//



అక్రమంగా 28 కింటాల్న రేషన్ బియ్యం ను ఆటోలో తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.సిద్దిపేట జిల్లా, జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోతు గోపి అనే వ్యక్తి నర్మెట్ట గ్రామంలో లబ్ధిదారుల నుండి అక్రమంగా ప్రభుత్వ పంపిణీ బియ్యం కొనుగోలు చేసిన 28 క్వింటాల్ల బియ్యం ప్రైవేట్ వాహనంలో రవాణా చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. నర్మెట్ట ఎస్సై నగేష్ గారు కేసు నమోదు చేసినారు.

# వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ బిజెపి కైవసంచేసుకోవాలని

మాజీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజా వర్ధన్ రెడ్డి

వనపర్తి :ప్రజా గొంతుక





వనపర్తి పట్టణ బిజెపి కార్యవర్గ సమావేశం లక్ష్మి కృష్ణ బ్రాకెట్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షులు ముఖ్యఅతిథిగా ఎద్దుల రాజా వర్ధన్ రెడ్డి  పాల్గొనడం జరిగింది బచ్చు రాము మాట్లాడుతూస్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తిలో 64 బూతులకు గాను 43 బూతులలో బిజెపి కి మెజార్టీ ఓట్లు వచ్చింది. దాదాపు 20 బూతుల్లో సెకండ్ గేర్ లో ఉన్నది మనం ప్రతి ఒక్కరం గెలవాలి కౌన్సిలర్ అంటే ప్రజల్లోకి వెళ్లి పని చేయాలని ఆయన అన్నారు. వార్డు లో ప్రజల సమస్యలు పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు పీఎం విశ్వకర్మ మరియు ఆవాస్ యోజన అంతోదయ తర్వాత రేషన్ కార్డులు పింఛన్లు మున్సిపాలిటీలోని సమస్యలు వార్డు ప్రజలకు దగ్గర్లో ఉండి పనిచేయడం వలన కచ్చితంగా మనం వాడు కౌన్సిలర్ గెలుస్తామని పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లి పనిచేసే కచ్చితంగా ఆశీర్వదిస్తారని 33 వార్డులకు గాను 26 వార్డులు గెలిచి బిజెపి సత్తా చాటాలని ఆయన బిజెపి శ్రేణులకు మార్గ నిర్దేశం చేశారు మున్సిపాలిటీ చైర్మన్ గెలవాలనికైవసంచేసుకోవాలని ఎద్దుల రాజయ్య వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మున్నూరు రవీందర్, రాష్ట్ర ఓబిసి మోర్చా  అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కొమ్ము శామ్యూల్,పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగురు లక్ష్మి, జిల్లా కార్యదర్శి పుష్ప, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ మరియు ఇతర నాయకులు భూత అధ్యక్షులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్

కంగ్టి మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మారుతి రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సోసైటీలో ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. రైతులకు సరిపడ యూరియా డిఎపి అందుబాటులో ఉందని, రైతులందరికీ అందించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. పంపిణీ కార్యక్రమంలో రైతులు , పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధ అమర జవాన్లకు "సీకేఎం డిగ్రీ కళాశాల ఎన్సిసి క్యాడెట్ల ఘన నివాళులు"



విద్యార్థులలో దేశభక్తిని నింపగలిగే కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలి సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్

వరంగల్, జూలై 26 (ప్రజా గొంతుక):

26 జూలై రోజున భరత జాతి కార్గిల్ వార్ హీరోస్ సాహసాలను గుర్తు చేసుకుంటూ.. ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు దేశభక్తితో సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ సహచర సిబ్బంది మరియు సికేఎం ఎన్సిసి క్యాడేట్లు ఘన నివాళులు అర్పించడం జరిగింది. అయితే ఇది దేశవ్యాప్తంగా ఒక పవిత్ర కార్యంగా జరుగుతున్నది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశభక్తిని నింపగలిగే కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొని మన రక్షక బలగాలకు కృతజ్ఞతలను సవినయంగా సగర్వంగా తెలియజేయాలని అత్యంత ప్రతికూల వాతావరణం, ఎత్తయిన మంచు కొండలు, సహజ హిమగిరిల అవరోధాల నడుమ జరిగిన ఈ యుద్ధంలో మన వీర జవాన్లు జాతి కోసం ప్రాణాలర్పించడం మనందరికీ ఆదర్శం కావాలని భరతమాత స్వేచ్ఛ కోసం ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించగలగడం త్యాగానికే మరో నిర్వచనం గా నిలుస్తుందని, అమర జవాన్లకు ప్రగాఢ నివాళులు అర్పిస్తూ.. జై జవాన్ జై కిసాన్ అని నినదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, శ్రీనివాస్ మరియు ఎన్సిసి క్యాడేట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కలెక్టర్ సంచిత్ గంగ్వార్  ఘనంగా జన్మదిన వేడుకలు



వనపర్తి :ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్  30వ జన్మదిన వేడుకలను కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు.రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు అదనపు కలెక్టర్ కు మొక్కలు, పూల బొకే, శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, ఏ. ఒ, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపిన వారిలో అన్నారు.

# చాపల గూడెంలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి అంగరంగ వైభవంగా  ఆశడమాసం బోనాలు ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో పువ్వులతొ,పచ్చని తోరణాలతొ యువకులు అలంకరించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి గ్రామంలోని మహిళలంతా భక్తిశ్రద్ధలతో కోడిపుంజులతో బోనాలు సమర్పించారు. మహిళలు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సంవత్సరము కూడా వర్షాలు బాగా పడి రైతులు మంచి పంటలు పండించుకొని అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండి లక్షయ్య, గుంటి రాములు, మొగులయ్య, సత్యం,గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కళాశాల కు సరియైనటువంటి దారి లేక విద్యార్థుల అవస్థలు...

ప్రజా గుంతక ఓదెల ప్రతినిధి :










ఓదెల మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మాణం చేశారు కళాశాలకు పోవడానికి దారులను మాత్రం మార్చారు దదాపు డి 86 కెనాల్ నుండి ఆఫ్ కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు సరియైనటువంటి దారి లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారు ఎంతోమందికి మొరపెట్టుకున్న కళాశాల వెళ్లే దారి మాత్రం నిర్మాణం చేయలేకపోయారు వర్షాకాలం వచ్చిందంటే మోకాలు లోతు బురదలోతులో కాలేజీకి పోయే పరిస్థితి ఇలాంటి పరిస్థితి చూసి విద్యార్థులు రావడంలేదని విద్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇన్ని సంవత్సరాలు అయినా ఏ ఒక్క అధికారి కూడా కాలేజీ గురించి పట్టించుకోవడం లేదని సరైనటువంటి వసతులు ఉన్న కాలేజీకి సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నామని కాలేజీ గ్రౌండ్లో పిచ్చి మొక్కలతో నిండిపోయి ఒక ఎడారిలాగా కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అనేకసార్లు పై అధికారులకు దీనిపై దరఖాస్తు ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు భావి భారత పౌరులను తయారుచేసే కళాశాలను ఏ విధంగా ఉన్నాయో దీన్ని చూస్తే అర్థమవుతుంది మండలానికి అన్ని వసతులు ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్టు ప్రతి కళాశాలకు దారులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను ఎన్నోసార్లు గమనించిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన ఏమాత్రం అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి అదేవిధంగా మోడల్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు కూడా అవస్థలు తప్పడం లేదు ఇంత పెద్ద కళాశాలలో నిర్మించి ఎంతో మందిని విద్యావంతులను చేద్దామనే ఒక గొప్ప ఆలోచనతో అన్ని వసతులతో కళాశాలలో నిర్మిస్తే దానికి సరియైనటువంటి దారులు లేక విద్యార్థులు కళాశాలకు రావడం సుముఖత చూపడం లేదని పలు విమర్శలు ఉన్నాయి అదేవిధంగా మోడల్ స్కూల్ నుండి జూనియర్ కాలేజీ వరకు గోడ నిర్మాణం చేశారని ఆ గోడ వెంటనే దారి ఉండటం వల్ల అనేకంగా ట్రాక్టర్లు వ్యవసాయ క్షేత్రాలకు  పోవడం వల్ల దారి మొత్తం బురదమయమై విద్యార్థులకు అనేక అవస్థలు పడుతున్నారు అదే రహదారిలో కరెంటు పోల్స్ ఉండడంవల్ల ట్రాక్టర్లు పడారి గోడకు తాకి పడారి గోడ క్రాక్ వచ్చిన సందర్భం ఉంది  ఇంత జరిగిన ఏ అధికారి గానీ దీన్ని పట్టించుకోవడంలేదని పలు విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని దారి నిర్మాణం చేసి విద్యార్థులకు రహదారి సౌకర్యం కల్పించి జూనియర్ కాలేజీ మోడల్ స్కూల్ కు విద్యార్థులు గణనీయంగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా గ్రామదేవత  బోనాలు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో గ్రామ మహిళలు అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు.ఈ బోనాల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో కోడిపుంజు, బోనం నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో బోనాలు సమర్పించారు. అదేవిధంగా గ్రామంలోని మహిళలంతా భక్తిశ్రద్ధలతో కోడిపుంజులతో బోనాలు సమర్పించారు.మహిళలు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సంవత్సరము వర్షాలు బాగా పండి రైతులు మంచి పంటలు పండించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా వెనుకబడిన ప్రాంతం కాబట్టి, ఎస్సి సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి: ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 26:  మాసబ్ ట్యాంక్ వద్ద ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రీతం గారిని, ములుగు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్  మర్యాద పూర్వకంగా కలిసి, ఎస్సి సంక్షేమానికి నిధుల కేటాయింపులో ప్రముఖ పాత్ర పోషించినందుకు గాను శాలువాతో సన్మానించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎస్సి సంక్షేమానికి 33,124 కోట్ల రూపాయలు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,  అలాగే మంత్రి సీతక్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా గిరిజన ఆటవిక ప్రాంతం, అందులోనూ చాలా వెనుకబడిన జిల్లా కాబట్టి, తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రీతం గారిని, ములుగు జిల్లా ఎస్సి సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని కోరారు.

# బస్సులు లేక విద్యార్థులు ఆటోలో ప్రయాణం



నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని రాసోల్ ముర్కుంజల్, దామరగిద్ద, గాంధీనగర్ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో నిత్యం తడ్కల్ కు వెళుతున్నారు. గత ఏడాది క్రితం ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించారని, ఇప్పుడు బస్సులు లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదని స్థానికులు తెలిపారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని బిఆర్ఎస్ యువ నాయకుడు జ్ఞానేశ్వర్ డియం ను శుక్రవారం కోరారు.

# ఆదివాసీ ,గిరిజనుల ట్రైబల్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి.

ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 26:భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండపల్లి సత్యం ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం,ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ లో భాగంగా, ఆదివాసి గిరిజనులకు హామీలు ఇచ్చి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా కూడా నేటి వరకు కూడా ఆదివాసి గిరిజనుల హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. దానికి నిరసనగా ములుగు జిల్లా కేంద్రంలో, కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వ హించామని అన్నారు. అంబేద్కర్ అభయహస్తం ( గిరిజన బంధు), అనే పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఆ హామీలను నీటి మీద మూటలాగా వదిలీ వేసారని అన్నారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, పక్క ఇంట్లో లేదా ఇంటి స్థలం కేటాయిస్తానని చెప్పడం జరిగింది. అది నేటికీ కూడా ఆ మాటలు నెరవేర్చక పోవడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞతకే వదిలేస్తా మని అన్నారు .మోసపూరిత హామీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మోస పూరిత హామీలు నెరవేర్చని వాగ్దానాలతో పరిపాలిస్తు న్నదని అన్నారు. జనాభా ప్రకారం ప్రభుత్వ కాంట్రాక్టు పద్ధతిలో ప్రైవేటు రంగ సంస్థల్లో మరియు విద్య సంస్థల్లో 12 శాతం రిజర్వేషన్ హామీ యిచ్చి నెరవేర్చని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు .ఆర్టికల్ 338 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడిగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీల కమిషన్ను విడదీసి ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజన శాఖ మంత్రి ని, వెంటనే నియమించాలని అన్నారు. విద్యాజ్యోతి పథకం కింద ఎస్సీ ఎస్టీలకు పదో తరగతి పాస్ అయినప్పటి నుండి పిహెచ్డి/ ఏం ఫిల్ వరకు, పాస్ అయిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల నుండి, 5 లక్షల రూపాయల వరకు విద్యార్థులకు విద్యాభివృద్ధి పథకం ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు. సమ్మక్క సారలమ్మ గిరిజన అభివృద్ధి పథకం కింద ప్రతి గిరిజన గుడాల తండాలకు ప్రతి ఏటా 25 లక్షల కోట్లు అభివృద్ధి పథకం ఏమైందని అన్నారు. గిరిజనులకు అసైన్డ్ భూములు ఇచ్చి, పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి మోసపూరిత హామీలతో ఓట్లు వేసుకున్న తర్వాత గిరిజనుల హామీ ఎక్కడికి వెళ్లిందని అన్నారు. ఆదివాసి, గిరిజనులకు ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని గిరిజనులకు తోడ్పాటు అభివృద్ధి అయ్యే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ కలెక్టర్ ఆఫీసులో ముట్టడి చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఆడప బిక్షపతి, కిసాన్ మోర్చావ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయించు నాగరాజు, ఎస్సీ మూర్చ జిల్లా అధ్యక్షులు వవిరాల జనార్ధన్, ములుగు మండల అధ్యక్షులు గాదం కుమారస్వామి, జిల్లా నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , భైకని మహేందర్, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు అజ్మీర్ కిషోర్ నాయక్, బెల్లంకొండ వినోద్, భూక్య దేవ్ సింగ్, జిల్లా నాయకులు కళ్లెపు ప్రవీణ్, చక్రధర్, ఇనుముల మహేష్, సాగర్, సిద్దు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు బదిలీలు సహజం

## అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు- మాజీ సర్పంచ్ కోనేటి స్వామి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



ప్రతి ఉపాధ్యాయులు అంకితభావంతో తమ విధులు నిర్వహించినప్పుడే లభిస్తుందని వి.ఎస్.ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి కట్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ లు అన్నారు. ప్రాథమిక పాఠశాలలో గత రెండున్నర సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాస్యం వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా పనిచేస్తూ పిల్లల మరియు గ్రామస్తులు అభిమానం పొందడం అభినందనీయమన్నారు అది తక్కువ కాలంలో అందరితో కలిసి మెలిసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులపై విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు అంగన్వాడి టీచర్ హాజీరా కొమురమ్మ లక్ష్మి కోనేటి రాములు యాదగిరి శ్రీకాంత్ హరి తదితరులు పాల్గొన్నారు

# మెదడువాపు వ్యాధిని నివారించాలి

మెదడువాపు వ్యాధి నివారణకు 15 ఏండ్ల లోపు విద్యార్థులకు జేఇ వాక్సిన్

డాక్టర్ మాధురి, సిహెచ్వో చంద్రప్రకాష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): జేఇ వ్యాక్సిన్ కంపెయిన్ లో భాగంగా మెదడువాపు వ్యాధి రాకుండా 9 నెలల నుండి 15 సంవత్సరాల వయసు గల విద్యార్థిని విద్యార్థులకు 2వ రోజు కేజీబీవీ కుల్కచర్లలో డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో,ఆశ్రమ ఉన్నత పాఠశాల కుల్కచర్లలో డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో డాక్టర్ మనీష్ కుమార్ ఆధ్వర్యంలో, స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు (జపనీస్ ఎన్సెఫలైటిస్) వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. వ్యాక్సిన్ కార్యక్రమం 25 తేదిన మొదలై ఆగస్టునెల 15 వ తేది వరకు కొనసాగుతుందని, మెదడువాపు వ్యాధి రాకుండా ఇచ్చే జేఇ వ్యాక్సిన్ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయులు హెడ్ మాస్టర్స్ సహకరించాలని చంద్ర ప్రకాష్ తెలిపారు.కేజీబీవీలో 312 మంది విద్యార్థులకు గాను 226 మంది హాజరయ్యారు.వీళ్ళందరికీ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. 46 మంది విద్యార్థులు అబ్సెంట్ అయ్యారు. 13 మంది విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నారు.

గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల కుల్కచర్ల 277 మంది విద్యార్థులకు గాను 181 మంది హాజరయ్యారు వారందరికి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. 91 మంది విద్యార్థులు అబ్జెంట్ కాగా 6 మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. బాలికల ఉన్నత పాఠశాల కుల్కచర్లలో 180 మంది విద్యార్తులకు గాను 102 మంది హాజరయ్యారు వారందరికి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. 72 మంది విద్యార్థులు ఆబ్సెంట్ కాగా 6 మంది విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్స్ దేవి జైపాల్ రెడ్డి సుందర్ రాజ్ టీచర్స్ మరియు సూపర్వైజర్ యాదమ్మ,సుజాత బి.సుజాత జంగమ్మ మంగమ్మ జ్యోతి రత్న గౌరీ హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య హాస్టల్,శ్రీలత చామంతి ఆశకార్యకర్తలు స్వరూప సునీత బాలమణి విజయలక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు...

# ఆదివాసీ ,గిరిజనుల ట్రైబల్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి.

## ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 26:భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండపల్లి సత్యం ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం,ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ లో భాగంగా, ఆదివాసి గిరిజనులకు హామీలు ఇచ్చి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా కూడా నేటి వరకు కూడా ఆదివాసి గిరిజనుల హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. దానికి నిరసనగా ములుగు జిల్లా కేంద్రంలో, కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వ హించామని అన్నారు. అంబేద్కర్ అభయహస్తం ( గిరిజన బంధు), అనే పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఆ హామీలను నీటి మీద మూటలాగా వదిలీ వేసారని అన్నారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, పక్క ఇంట్లో లేదా ఇంటి స్థలం కేటాయిస్తానని చెప్పడం జరిగింది. అది నేటికీ కూడా ఆ మాటలు నెరవేర్చక పోవడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞతకే వదిలేస్తా మని అన్నారు .మోసపూరిత హామీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మోస పూరిత హామీలు నెరవేర్చని వాగ్దానాలతో పరిపాలిస్తు న్నదని అన్నారు. జనాభా ప్రకారం ప్రభుత్వ కాంట్రాక్టు పద్ధతిలో ప్రైవేటు రంగ సంస్థల్లో మరియు విద్య సంస్థల్లో 12 శాతం రిజర్వేషన్ హామీ యిచ్చి నెరవేర్చని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు .ఆర్టికల్ 338 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడిగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీల కమిషన్ను విడదీసి ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజన శాఖ మంత్రి ని, వెంటనే నియమించాలని అన్నారు. విద్యాజ్యోతి పథకం కింద ఎస్సీ ఎస్టీలకు పదో తరగతి పాస్ అయినప్పటి నుండి పిహెచ్డి/ ఏం ఫిల్ వరకు, పాస్ అయిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల నుండి, 5 లక్షల రూపాయల వరకు విద్యార్థులకు విద్యాభివృద్ధి పథకం ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు. సమ్మక్క సారలమ్మ గిరిజన అభివృద్ధి పథకం కింద ప్రతి గిరిజన గుడాల తండాలకు ప్రతి ఏటా 25 లక్షల కోట్లు అభివృద్ధి పథకం ఏమైందని అన్నారు. గిరిజనులకు అసైన్డ్ భూములు ఇచ్చి, పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి మోసపూరిత హామీలతో ఓట్లు వేసుకున్న తర్వాత గిరిజనుల హామీ ఎక్కడికి వెళ్లిందని అన్నారు. ఆదివాసి, గిరిజనులకు ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని గిరిజనులకు తోడ్పాటు అభివృద్ధి అయ్యే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ కలెక్టర్ ఆఫీసులో ముట్టడి చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఆడప బిక్షపతి, కిసాన్ మోర్చావ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయించు నాగరాజు, ఎస్సీ మూర్చ జిల్లా అధ్యక్షులు వవిరాల జనార్ధన్, ములుగు మండల అధ్యక్షులు గాదం కుమారస్వామి, జిల్లా నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , భైకని మహేందర్, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు అజ్మీర్ కిషోర్ నాయక్, బెల్లంకొండ వినోద్, భూక్య దేవ్ సింగ్, జిల్లా నాయకులు కళ్లెపు ప్రవీణ్, చక్రధర్, ఇనుముల మహేష్, సాగర్, సిద్దు, పవన్ తదితరులు పాల్గొన్నారు.